



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 23-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 161 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆటోమొబైల్ హబ్‌గా ఏపీ

- కొరియన్ కార్ల కంపెనీ 'కియ' ప్రారంభం
- గొల్లపల్లి డ్యాంకు హంద్రీనీవా ద్వారా త్వరితగతిన నీళ్లు
- రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్లూ కష్టపడుతున్నా
- హక్కుల సాధనకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలి
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అనంతపురం: ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ హబ్‌గా మారిపోతుందని ప్రకటించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అనంతపురం జిల్లా పెనుకొండ వద్ద గురువారం కొరియన్ కార్ల కంపెనీ కియ ఇన్‌స్టలేషన్‌ను ప్రారంభించిన చంద్రబాబు.. అక్కడ జరిగిన సభలో ప్రసంగించారు.

కియ కార్ల పరిశ్రమకు పెనుకొండ ప్రాంతం అత్యంత అనువైనది అని బాబు అన్నారు. పరిశ్రమకు ఎదురుగానే ఉన్న హైవేకు ఒకవైపు బెంగళూరు, మరోవైపు హైదరాబాద్ ఉన్నాయన్నారు.

అలాగే ఈ ప్రాంతానికి చెన్నై దగ్గర, కృష్ణపట్నం పోర్టు కూడా దగ్గర అని.. అన్నింటికీ మించి అమరావతి కూడా దగ్గర అని బాబు చెప్పారు. కార్ల ఉత్పత్తిలో దక్షిణ కొరియా ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందని, పెనుకొండ వద్ద ఏర్పాటు చేసిన కర్మాగారంలోనే కియ అత్యధిక స్థాయిలో కార్లను ఉత్పత్తి చేస్తుందని బాబు అన్నారు.

కియ కార్ల కర్మాగారం కోసమే పక్కనే ఉన్న గొల్లపల్లి డ్యాంకు హంద్రీనీవా ద్వారా త్వరితగతిన నీళ్లు అందించామని బాబు ప్రకటించారు. కియ రాక వల్ల అనంతపురం జిల్లా రూపురేఖలు మారిపోతాయని అన్నారు. తరువాయి 2లో

## తెలుగురాష్ట్రాల సీఎస్‌లకు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

**శ్రవణ్ కుమార్ ఫిర్యాదుకు స్పందన**
**విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలేంటి?**
**నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలి**
**ఎన్‌హెచ్‌ఆర్సీ హుకుం**

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల సీఎస్‌లకు ఎన్‌హెచ్‌ఆర్సీ (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్) నోటీసులు జారీచేసింది. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులపై ఒత్తిళ్లే ఆత్మహత్యలకు దారితీస్తున్నాయంటూ సుప్రీంకోర్టు న్యాయవాది శ్రవణ్ కుమార్ ఎన్‌హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు చేశారు.

దీనిపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్సీ... నాలుగు వారాల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఇరు రాష్ట్రాల సీఎస్‌లకు ఆదేశించింది.

## పెరూలో ఘోర రోడ్డు ప్రమాదం..

- 44 మంది మృతి
- నదిలో కొట్టుకుపోయిన మృతదేహాలు
- సంఘటనా స్థలికి ఎమర్జెన్సీ బృందాలు
- బాధిత కుటుంబాలకు పెరూ అధ్యక్షుని సానుభూతి



వార్త 2లో..

## రవాణా ద్వారా పరివర్తన

- ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి పెద్ద పీట
- రహదారుల కోసం రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు!
- ప్రధాని మోదీ సరికొత్త నినాదం



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈశాన్య భారతదేశం అభివృద్ధికి ఓ స్వప్నాన్ని ఆవిష్కరించారు. నాగాలాండ్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన త్యెన్సాంగ్‌లో ఓ బహిరంగ సభలో గురువారం మాట్లాడారు. త్యెన్సాంగ్‌లో ఒకే భారత్ - శ్రేష్ఠ భారత్ స్వప్నం తనకు సాకారమైందన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి తనకు ఓ ప్రత్యేకమైన స్వప్నం (విజన్) ఉందని అన్నారు. రవాణా ద్వారా పరివర్తన అనేదే తన స్వప్నమని తెలిపారు. నాగాలాండ్‌కు అనుసంధానతే పెను సవాలు అని తెలిపారు.

దాన్ని నిర్మూలించడానికి తాము అలుపెరుగకుండా కృషి చేస్తున్నామన్నారు. నాలుగేళ్ళలో 500 కి.మీ. జాతీయ రహదారులను నిర్మించామన్నారు. నాగాలాండ్ రహదారుల కోసం రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఈ ప్రాంతం సుసంపన్నమయ్యేందుకు కృషి చేస్తున్నామన్నారు.

## విజయసాయి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఖండన



అమరావతి: ఐఏఎస్ అధికారులు సతీష్ చంద్ర, ఏబీ వెంకటేశ్వర రావుపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా అధికారులు తమ విధులను నిర్వహిస్తారని, ప్రభుత్వాలు మారుతాయి కానీ... అధికారులు మారరని, వారి పని వారు చేస్తుంటారని అన్నారు. అధికారులకు రాజకీయాలు అంటగట్టడం సరికాదని విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్‌చంద్రపై విజయసాయిరెడ్డి చేసిన విమర్శలను రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. తాము అధికారంలోకి వస్తే సతీశ్‌చంద్ర సంగతి చూస్తామని హెచ్చరించడం బాధ్యతా రాహిత్యమని సంఘం రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి సతీశ్‌చంద్ర నిస్వార్థంగా సేవలందిస్తున్నారని.. తరువాయి 2లో

## బ్యాంకు ఆస్తులమ్మైనా సరే చెల్లించాల్సిందే

**పీఎన్‌బీకి అధికారి సూచన**

న్యూఢిల్లీ: బ్యాంకర్లకు చెల్లించాల్సిన నిధుల కోసం అవసరమైతే తమ ఆస్తులనైనా అమ్ముకోవాలని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు సూచించారు. కొద్దిల రోజుల క్రితం నీరవ్ మోదీ అనే వజ్రాల వ్యాపారి రూ.11,400 కోట్లు రుణాలు తీసుకొని బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు ఉడాయించిన విషయం తెలిసిందే. అయితే ఈ రుణాలు ఇప్పించడంలో పీఎన్‌బీ మధ్యవర్తిత్వం చేయడంతో బ్యాంకర్లు పీఎన్‌బీనే తమ బాకీలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. బకాయి పడ్డ బ్యాంకర్లకు చెల్లించడానికి తమ వద్ద కేవలం రూ.6 వేల కోట్లే ఉన్నాయని, అంతకు మించి తమ వద్ద నిధులు లేవని పీఎన్‌బీ స్పష్టం చేసింది.

దీనికి స్పందించిన ఆయన రుణ అవసరాల కోసం మేము మీకు ఈక్విటీని అందించాం. ఇప్పుడు బకాయిలు చెల్లించేందుకు మీ దగ్గర నిధులు లేకపోతే నాన్ కోర్ ఆస్తులు తరువాయి 2లో

## సీఎం కేసీఆర్‌కు సోదరి వియోగం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ పరామర్శించారు. సోదరి వియోగంతో బాధపడుతున్న ముఖ్యమంత్రిని గవర్నర్ కలిశారు. సీఎం కేసీఆర్ రెండో సోదరి పి. విమాలా బాయి బుధవారం తరువాయి 2లో

## ఏపీ పరిణామాలపై సమాలోచనలు



హైదరాబాద్: జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా వివిధ పరిణామాలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా మార్చి 1న గుంటూరులో జరగనున్న రౌండ్‌టేబుల్ సమావేశానికి తరువాయి 2లో






## సమ్మిట్ సమావేశాలకు చురుగ్గా ఏర్పాట్లు

**గతంకన్నా మెరుగ్గా నిర్వహించండి .. మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం: ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు నిర్వహించబోయే సిఐఐ భాగస్వామ్య సదస్సును గతంలో నిర్వహించిన దానికన్నా మెరుగ్గా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం మంత్రి ఏపిఐఐసి గ్రౌండ్స్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు ప్రారంభ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి, పలు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరౌతున్నారన్నారు. మూడు రోజులు జరిగే ప్లీనరీ సమావేశాలకు దేశ విదేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. 2016-17 సంవత్సరంలో జరిగిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో 876 ఎంఓయులు, 11 లక్షల కోట్లకు పైగా ఇన్వెస్ట్‌మెంట్ జరిగిందని, 22 లక్షల పైబడి ఎంప్లాయిమెంట్ రావడం జరిగిందన్నార. ఈ సంవత్సరం సుమారు 400 ఎంఓయూలు, 3 లక్షల కోట్లకు పైబడి ఇన్వెస్ట్‌మెంట్ జరగనున్నదన్నారు. 2016 సంవత్సరం జరిగిన ఎంఓయూలలో జీ-1, జీ-2. జీ-3. జీ-4 వై కేటగిరీ వారీగా ఎంఓయూలను విభజించడం జరిగిందన్నారు. జి. కేటగిరీలో 42.85 శాతం ఎంఓయూలు, 35.16 శాతం ఇన్వెస్ట్‌మెంట్, 1.13 శాతం ఎంప్లాయిమెంట్ రావడం జరిగిందన్నారు. 2017 సంవత్సరం ఎంఓయూలలో జి. కేటిగిరీలలో 10 శాతం ఎంఓయూలు, 1.03 శాతం ఇన్వెస్ట్‌మెంట్, 1.39 శాతం ఎంప్లాయిమెంట్ రావడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 24వ తేదీ సాయంత్రం లాలూ కంపెనీ చేపట్టబోయే కన్వెన్షన్ సెంటర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 26వ తేదీ జీవీఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, జెసి-2 డాక్టర్ సిరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం



గాజువాక: యువతతోనే దేశాభివృద్ధి సాధ్యంమని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం మానవ సంబంధాల డిప్యూటి జనరల్ మేనేజర్ కె.అప్పారావు పేర్కొన్నారు. సింధియా సమీపంలో ఉన్న ఇండియన్ మారిటైం యూనివర్శిటీ విశాఖ క్యాంపస్‌లో సామాజిక చైతన్య కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "భారతదేశాన్ని ఎలా మార్చాలి?" అనే చర్చా కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మార్పు వ్యక్తిగతంగా, వ్యవస్థాగతంగా రావాలని అభిషించారు. ప్రజల అలవాట్లు, వైఖరులు మారితే దేశంలో ఎంతో అభ్యుదయం కనిపిస్తుందని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న హెచ్.పి.సి.ఎల్. మానవ సంబంధాల మేనేజర్ యు.ఎస్.ఎస్.శర్మ ప్రసంగిస్తూ యువత దేశం గురించి, దేశ సమస్యల గురించి ఆలోచించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన క్యాంపస్ డైరెక్టర్ యు.ఎస్.రమేష్ మాట్లాడుతూ తమ యునివర్శిటిలో చదువుతోపాటు ఆటపాటలు, మేధోపరమైన చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి అధ్యక్షతన దేశాన్ని సామాజికంగా, పర్యాటకంగా ఎలా మార్చాలి అనే అంశంపై విద్యార్థులు బృంద చర్చలు జరిపి తమ అభిప్రాయాలను తెలియజేసారు. భూసంస్కరణలు రావాలని, చట్టాలు పటిష్టంగా అమలు జరగాలని, ఎన్నికల విధానంలో మార్పులు రావాలని, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలని బడ్జెట్‌లో అధిక కేటాయింపులు జరపాలని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అనంతరం చర్చల్లో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాసాగర్, శిరీషా సీతా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్‌లో మహిళలపై లైంగిక వేదింపులు ఆపాలి

**- సి-షిఫ్ట్ డ్యూటీలు రద్దుచేయాలి- సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము**



అచ్యుతాపురం: బ్రాండిక్స్‌లో మహిళలపై లైంగిక వేదింపులు ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేసారు. గురువారం ఆయన స్థానిక సిఐటియు కార్యాలయంలో బ్రాండిక్స్‌లో మహిళలపై లైంగిక వేదింపులు ఆపాలని గోడ పత్రికను సిఐటియు నాయకులతో కలిసి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండిక్స్‌లో పని చేస్తున్న మహిళలకు రక్షణ లేదని, మహిళా ఉద్యోగినులపై జరుగుతున్న లైంగిక వేదింపులు, అత్యాచారాలు ఆపాలన్నారు. బ్రాండిక్స్‌లో పనిచేస్తున్న మహిళలకు భద్రత లేకపోవడంతో ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో అవమానాలకు గురౌతున్నారని, అసభ్యప దజాలంతో తిట్టడం నిత్య కృత్యంగా మారడంతో మహిళలు లోలోపల కుమిలిపోతున్నారని ఆరోపించారు. రాత్రులు సి-షిఫ్ట్ మహిళలతో విదులు నిర్వహించకూడదని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చినా సెజ్‌ల్లో రాత్రి డ్యూటీలు అమలు చేస్తున్నారన్నారు. 16 వేలమంది మహిళలు పనిచేస్తున్న బ్రాండిక్స్‌లో మహిళలకు ప్రత్యేకంగా రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని షోర్ టు షోర్ లో జరిగిన ఘటనలు పునరావృత్తం జరగకండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్యాయం జరిగిందని మహిళా కార్మికులు అడిగితే యాజమాన్యం అన్యాయంగా తొలగిస్తుందన్నారు. జీతాలు పెంచమని అడిగితే జీవో లేదని యాజమాన్యం నాడకాలాడుతుందన్నారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని లేని పక్షంలో కార్మికుల ఆగ్రహనికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.సోమునాయుడు, ఆర్.లక్ష్మి, దామోదర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియుకె అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసా

**ఉపకులపతి వివిఎస్ కుమార్**



కాకినాడ : కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాకేతిక విశ్వవిద్యాలయం అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసానని ఉపకులపతి వివిఎస్ కుమార్ అన్నారు.గురువారం ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో రెండు సార్లు (2015, 2018) స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించామని, జాతీయ స్థాయిలో ఉపకులపతుల సమావేశం నిర్వహించి సాంకేతిక విద్యలో తీసుకురావాల్సిన విప్లవాత్మక మార్పులపై చర్చించామన్నారు. అధ్యాపకుల కొరతను అధిగమించుటకై మ్యాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల్లో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించేందుకు జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని, మహిళా కళాశాలలకు ఇందులో మినహాయింపునిచ్చామని, పరీక్షా కేంద్రాలైన కళాశాలలు 25కిలోమీటర్ల పరిధిలో లేకపోతే వాటికి మినహాయింపును ఇవ్వడం జరిగిందన్నారు.పిహెచ్‌డి ప్రవేశాలను నిబంధనలకు అనుగుణంగా కఠినతరమైన విధివిధానాలతో సిఫార్సులకు తావు లేకుండా అర్హత పొందిన అభ్యర్థులకే ప్రవేశాలు కల్పించామని, థీసిస్‌ను అతి గోప్యంగా పంపించి మూల్యాంకణం జరిపిస్తున్నామన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్ & ప్లానింగ్ (డిఏపి) వారు ఒక యాప్‌ను రూపొందించి అనుబంధ కళాశాలల అధ్యాపకుల వివరాలను, పాన్, ఆధార్ కార్డుతో సహా పొందుపరుస్తున్నారని, దీని వలన వారి వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకురాగలిగామన్నారు. ర్యాటిఫికేషన్‌ను పద్ధతి ప్రకారం నిర్వహించి అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 17న గుంటూరు జిల్లా కోటప్పకొండ సమీపంలో జెఎన్‌టియుకె నరసారావుపేట కళాశాల నూతన భవనాలకు శంఖుస్థాపన చేశారని, దీనికై ప్రభుత్వం 85.94ఎకరాల స్థలం కేటాయించిందని, వచ్చే జూన్ / జులైలోగా తృతీయ సంవత్సరం బీటెక్ విద్యార్థులను నూతన భవనాలలోకి తరలిస్తామని, కొత్తగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టబోతున్నామన్నారు.జెఎన్‌టియుకె దిగ్విజయంగా ఎంసెట్‌ను రెండు ఆఫ్‌లైన్ పద్ధతిలో ఒకసారి ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించడం జరిగిందని, ఈ ఏడాది కూడా ఎంసెట్ ప్రవేశ పరీక్షను ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహిస్తామన్నారు. అంతేగాక పోలీస్ రిక్రూట్‌మెంట్, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఏపి ట్రాన్స్‌కో, ఏపి జెన్‌కో మొదలగు పోటీ పరీక్షలను నిర్వహించామన్నారు. జెఎన్‌టియుకెలో ప్రతీ ప్రయోగశాలలోను సిసి కెమెరాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను పెంచామన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు

**60కేసులు నమోదు...10 వాహనాలు సీజ్**



కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా కాకినాడ రవాణా శాఖ ఆధ్వర్యంలో నగరంలో కళాశాలల కూడళ్ళలో గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో లైసెన్స్‌లు, హెల్మెట్‌లు, త్రిబుల్ రైడ్ మోటారు సైకిళ్ళు నడుపుతున్న 60 మంది విద్యార్థులను గుర్తించి కేసులు నమోదు చేసారు.రికార్డులు సక్రమంగా లేని మరో 10 వాహనాలను సీజ్ చేసినట్లు సీనియర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు తెలిపారు.

ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వారానికి రెండు రోజులు ఈప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందాన్నారు.

ఈతనిఖీలతో పాటు విద్యార్థులకు రోడ్డు నియమాలు,హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయడం జరుగు తుందన్నారు.

ఈతనిఖీలలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు శివకామేశ్వర రావు,రాధిక, సబిత, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.501 కోట్లతో నూతన బడ్జెట్

**బడ్జెట్ బాగుంది ఎమ్మెల్యే కొండబాబు కితాబు**



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ నూతనంగా కౌన్సిల్ ఏర్పడిన తరువాత అధికారులు నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2018-19 సంవత్సరానికిగానూ 501 కోట్ల 21లక్షల 18వేల రూ.అచంనాలను రూపొందిచారు. 2017-18 సంవత్సరంకంటే రూ.30కోట్ల అదనంగా జమచేసి బడ్జట్ అంచనాలను తయారుచేసారు. అయితే 2017-18 సంవత్సరంలో 471 కోట్ల 89 లక్షల 50వేల రూపాయలు అంచనావేయగా దీనిని మరలా రూ. 289కోట్ల 2లక్షల18వేలుగా సవరించారు. ఇక్కడే అందరికీ అర్థంకాని విషయం. సవరించిన అంచనాల ప్రాతిపదికగా తీసుకొని బడ్జెట్ తయారు చేయకుండా కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టడంపై అందరూ నోరెళ్ళబెడుతున్నారు. మూలధనం 2017-18 సరవరించిన బడ్జెట్‌లో రూ.8611.58 లక్షలు ఉండగా కొత్త బడ్జెట్‌లోరూ. 27787 లక్షలుగా అలాగే మొత్తం రాబడి కింద సవరించిన బడ్జెటలోరూ. 16461.69 లక్షలు ఉండగా రూ.36542.95లక్షలుగా చూపించడం ఎంతవరకూ జమంజసమనే వాదన వినిపిస్తోంది. ముగింపు నిల్వలతో ఏమైనా బడ్జెట్ అంచనాలు పెంచారా అంటే అదీలేదు. 2018 నాటికి ముగింపు నిల్వరూ.13578.23 కోట్లు అంచనాగా చూపించారు. దీనిని బట్టి బడ్జెట్ ఏవిధంగా ఇంత మొత్తంలో ప్రవేశపెట్టారో తెలియడంలేదన్నది ప్రతిపక్షాల ఆరోపణ. అలాగే బడ్జెట్‌లో వాడిని పదజాలాలు కూడా చాలా మంది అర్థంకాని పరిస్థితి. మరోవైపు బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశంలో నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) మాట్లాడుతూ బడ్జెట్ చాలా బావుందని కితాబిచ్చారు. ఫెన్షన్ పథకాన్ని ఎన్టీఆర్ భరోసా పథకంగా మార్చమని ఈ సందర్భంగా మేయర్‌కు తెలిపారు. దీనిపై మేయర్ స్పందిస్తూ కమీషనర్‌ను నోట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. తదనంతరం ఎంపి తోట నరసింహం మాట్లాడుతూ పండుగలకు పారిశుద్యానికి గత బడ్జెట్‌లో రూ.65 లక్షలు ఉండగా ప్రస్తుత బడ్జెట్‌లోరూ. 25 లక్షలుగా పెట్టడమేంటని నిలదీసారు. ఇలా రూ.40లక్షలు చూపించడం సరికాదన్నారు. అలాగే నీటి సరఫరాకి కూడా పాత లెక్కలే పెట్టడం సరికాదన్నారు. కొన్ని పదాలు అర్థం కావడంలేదని 29 పేజీలో పెట్టిన చందాలు అనే పదం అర్థంకాలేదని ఈ చందాలు ఎవరిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనిపై కమీషనరు స్పందిస్తూ వీటిని కాంట్రిబ్యూషన్‌తో ఉన్న స్కీమ్‌ల కోసం వీటిని పెట్టిడం జరిగిందని వివరణఇచ్చారు. వైఎస్సార్‌సీపీకార్పొరేటర్ కంపర రమేష్ మాట్లాడుతూ బిపిఎస్ కింద ఉన్న ఫండ్స్ రూ.15 కోట్ల నుంచిరూ. 18 కోట్ల వరకూ బ్యాంక్‌లలో ఉన్నాయని వీటిని జి.వో నెంబర్ 190 ప్రకారం సద్వినియోగం చేయాలని సూచించారు. మరో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ కిషోర్ మాట్లాడుతూ పన్నుల బాకాయిలు బాగా పెరిగిపోయాయని వాటిని వసూలు చేయడానికి తెలంగాణా ప్రభుత్వం మాదిరిగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వ కార్యాలయాల పన్నులను పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై కార్పొరేషన్ అధికారులు, ఎమ్మెల్యే చొరవతీసుకోవాలన్నారు. ఇదిలావుండగా బిజెపి కార్పొరేటర్ ఎమ్మెల్యే మధ్య కొంత సేపు సంవివాదం నడిచింది. ఫెక్షన్‌కు ఎన్‌టిఆర్ భరోసా పేరు పెట్టమని ఎమ్మెల్యే కొండబాబు సూచించడంపై బిజెపి కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీప్రసన్న ప్రశ్నించారు. ఎన్టీఆర్ భరోసా బదులు ప్రధానమంత్రి ఎన్టీఆర్ భరోసా పెట్టాలని ఆమె ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తంచేసారు. కేంద్ర రాష్ట్ర నిధులపై ఎక్కడ స్పష్టతలేదన్నారు. దీంతో ఎంపి నరసింహం కలుగజేసుకొని చంద్రన్న భీమాకు బదులు ప్రధానమంత్రి చంద్రన్న భీమాగా మార్పుచేసారని దానిలో తప్పేంలేదని అన్నారు. ఈలోపుగా కొత్త గందరగోళంగా ఏర్పడటంతో మేయర్ ఆవిషయాన్ని పక్కడనపెట్టి మరో కార్పొరేటర్ మాట్లాడవలసింగా చెప్పడంతో సమస్య పక్కదారిపట్టించడం కొసమెరుపు...

**మొదటి పేజీ తరువాయి**

## ఆటోమొబైల్ హబ్‌గా ఏపీ

రాష్ట్రం కోసం రేయింబవళ్లూ పనిచేస్తున్నా..

కొందరు నన్ను తిడుతున్నారు. ప్రత్యేక హోదా కేంద్రాన్ని అడగట్లేదని. రాత్రింబవళ్లూ నన్ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. 2014లో మన రాష్ట్ర పరిస్థితికి నేటికి చాలా తేడా ఉంది. ఇందుక్కారణం నేను రాత్రింబవళ్లూ కష్టపడి పనిచేయడం ఒకటైతే.. ప్రజలు నేను ఇచ్చిన పిలుపు అందుకోవడం. అంతా కలిసి తెలివిగా పనిచేసి అభివృద్ధి వైపు వెళ్తున్నాం. అందువల్లే కష్టాలనుంచి గట్టెక్కుతున్నాం. అదే, పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలను అమలుచేస్తే ఇంకా అభివృద్ధి చెందేవాళ్లం. రాష్ట్రానికి రావాల్సినవి ఇచ్చే వరకు గట్టిగా అడుగుతున్నాం. దక్షిణ కొరియా చాలా చిన్న దేశం. ప్రపంచమంతా అక్కడ పెట్టుబడులు పెట్టారు. పరిశ్రమలు పెట్టారు. బ్రహ్మాండంగా ఆ దేశాన్ని అభివృద్ధి చేశారు. మన హక్కుల కోసం, న్యాయం కోసం పోరాడుదాం. కష్టపడి పనిచేద్దాం. ప్రపంచంలోనే తెలుగువాడికి గుర్తింపు వచ్చే వరకు నిరంతరం పనిచేయాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్దాం. తెలుగువాడి హక్కులు గుర్తించకపోయినా, మనోభావాలను గౌరవించకపోయినా ఎవరినీ వదలను. మా ఆత్మగౌరవాన్ని కించపరచొద్దు. న్యాయం చేయండి. మమ్మల్ని అందరితో సమానంగా పైకి వచ్చేవరకు మా హక్కులు మాకు కల్పించండి. దీంట్లో ఎక్కడా రాజీపడను.

అలాంటి వారిని అభిమానిస్తా..

హక్కుల సాధన కోసం రోడ్లపైకి వచ్చి వచ్చి అడగడంలో తప్పులేదు. రాబోయే రోజుల్లో ఒత్తిడి పెంచుదాం. శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తే మనమే నష్టపోతాం. ఆందోళనలు పద్ధతి ప్రకారం ఉండాలి. జపాన్‌లో అయితే, ఆందోళనలు చేస్తారు. ఎలాగంటే.. ఆ సమయంలో ఎక్కువ శ్రమచేసి ఉత్పత్తి చేస్తారు. ఈ రోజు మన రాష్ట్రంలో అదే అవసరం. 2014లో బిల్లు తెచ్చినప్పుడు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ వారు మన పొట్టకొట్టారు. ఈ సమయంలో ఆందోళన చేసుకుంటూ శాంతి భద్రతల సమస్య సృష్టించుకుంటే నష్టపోతాం. కసిగా ఉందాం. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని నేను పిలుపు ఇస్తే దేశంలో ఏకధాటిగా ఆ పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యేలా చేశారు. ఈ రోజు మళ్లీ అదే బాధ, ఆవేశం ప్రజల్లో ఉంది. నష్టపోయామనే ఆవేదన ఉంది. మాకే ఎందుకు అన్యాయం చేస్తున్నారనే బాధ ఉంది. కొందరు నాయకులు దీన్ని ఆసరా చేసుకొని రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నారు. కొందరు నిజాయతీగా ఉద్యమం చేస్తున్నారు. రాష్ట్రానికి ప్రయోజనం చేకూరేలా ఎవరు పనిచేసినా అభిమానిస్తా. వారి సహకారం తీసుకుంటా. ఇది రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. హక్కుల సాధనకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలి అని సీఎం విజ్ఞప్తి చేశారు.

## విజయసాయి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఖండన

అమరావతి నుంచి పాలన నడిచేలా తగిన ఏర్పాట్లు ఒక క్రమపద్ధతిలో చేసుకుంటూ వస్తున్నారని వివరించారు. అనేక సవాళ్లతో లక్ష్యాలను సాధించేందుకు శ్రమిస్తున్న సివిల్ సర్వీసు అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై జరిగిన దాడిని కూడా తమ సంఘం ఖండిస్తోందని తెలిపారు.

## సీఎం కేసీఆర్‌కు సోదరి వియోగం

సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కన్నుమూసిన విషయం తెలిసిందే. అనంతరం ఆమెకు తిరుమల గిరిలోని స్వర్గ్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## బ్యాంకు ఆస్తులమ్మైనా సరే చెల్లించాల్సిందే

అమ్మి నగదు సమకూర్చుకోండి అని బ్యాంకుకు సూచించారు. కాగా ఈ కుంభకోణంపై ప్రభుత్వం కూడా గట్టి చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే నీరవ్ ఆస్తులపై ఈడీ, సీబీఐ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పలు ఆస్తులను, భారీగా వజ్రాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా ఆయనకు చెందిన తొమ్మిది లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ కుంభకోణానికి సంబంధించి ప్రస్తుతం ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోందని సమాచారం.

## ఏపీ పరిణామాలపై సమాలోచనలు

° రావాల్సిందిగా పవన్‌కల్యాణ్‌ను రామకృష్ణ ఆహ్వానించారు. సమావేశం తర్వాత పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. జాయింట్ ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ కొనసాగింపుగానే రామకృష్ణ కలిశారని తెలిపారు. ప్రత్యేక హోదాపై టీవీల్లో చర్చలు జరుగుతుండగా దాడులు చేయడమేంటని నిలదీశారు. నాపై వ్యక్తిగతంగా విమర్శలు చేసినా.. పట్టించుకోను, కానీ నిరసన వ్యక్తం చేసే వారిపై దాడులు చేయడం సరికాదు అన్నారు. ఎవరైనా తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉందన్నారు. విద్యుత్ కార్మికులు, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నానన్నారు. మార్చి 1న గుంటూరులో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరవుతానో లేదో రెండ్రోజుల్లో చెబుతానని వెల్లడించారు. ఆ రోజున ఇతర కార్యక్రమాలు ఉన్నందున అక్కడి నిర్వాహకులను ఒప్పించాల్సిన అవసరం ఉందని పవన్ తెలిపారు.

సీపీఐ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. పవన్‌తో వివిధ అంశాలపై చర్చించామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగింది కాబట్టే న్యాయం చేయమంటున్నామన్నారు. ప్రత్యేక హోదా అంశంపై టీవీల్లో చర్చలు జరిపేవాళ్లపై దాడులు చేయడం సరైన వైఖరి కాదన్నారు. ఎవరు దాడులు చేస్తున్నారో వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులు, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రామకృష్ణ కోరారు.

ప్రస్తుతం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఏపీకి ప్రత్యేక హోదా గురించి విస్తృత స్థాయిలో కార్యాచరణకు దిగిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్, లోక్‌సత్తా జేపీలతో చర్చలు జరిపారు.

## పెరూలో ఘోర రోడ్డు ప్రమాదం..


లిమా (పెరూ): పెరూలోని ఒకొనా రీజియన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ డబుల్ డెక్కర్ బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో 44 మంది దుర్మరణం చెందారు. బుధవారం అరెకిపాలోని పాన్ అమెరికన్ హైవేపై ఈ సంఘటన చోటుచేసుకున్నట్టు స్థానిక మీడియా వెల్లడించింది. ఓ నదిపై నిటారుగా ఎత్తైన కొండలను ఆనుకుని వెళ్లే హైవే మలుపు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఎమెర్జెన్సీ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి తరలివెళ్లాయి. బాధితుల మృతదేహాలు కిందనే ఉన్న నదిలో కొంత దూరం మేర కొట్టుకుపోయాయనీ.. ఇప్పటి వరకు 44 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు. బస్సు బయల్దేరినప్పుడు అందులో మొత్తం 45 మంది ప్రయాణిస్తున్నట్టు చెబుతున్నారు. అయితే మార్గమధ్యంలో మరికొందరు ఎక్కినట్టు భావిస్తున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

కాగా ప్రమాదం గురించి తెలుసుకున్న పెరూ అధ్యక్షుడు పెడ్రో పాబ్లో కుజిన్స్కి... భాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అరెకిపాలో జరిగిన ఘోర ప్రమాదంలో తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. తక్షణ సాయం అందించే విధంగా అన్నిరకాల చర్యలు తీసుకున్నాం. బాధితులకు సత్వర చికిత్స అందించే విధంగా వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించాం... అని ట్వీట్ చేశారు. కాగా గత నెలలో ఇదే రహదారిపై పసామాయో సమీపంలో ఓ బస్సు మరో ట్రక్కును ఢీకొట్టటంతో 52 మంది ప్రాణాలు కోల్పోయారు.





సిఐఐ సమ్మిట్ సమావేశానికి జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు. మీడియా సెంటర్‌ను కమిషనర్‌తో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విభజన హామీలు అమలు కోసం మార్చి4 న ఉత్తరాంధ్ర చర్చా వేదిక నిర్వహించనున్న కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన కార్యక్రమం గురించి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ యోగానంద్‌ను గురువారం మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కలసి వివరిస్తున్న చిత్రం.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో గీతం విద్యార్థిని ప్రతిభ



సాగర్‌నగర్ : ఇటీవల విశాఖలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో గీతం ఇంజనీరింగ్ విద్యార్థిని పి.రమ్యశ్రీ రజత పతకాన్ని అందుకున్నారు. స్థానిక రాజీవ్ గాంధి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలో 55 కేజీల విభాగంలో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించారు. అలాగే అఖిల భారత బూడోఖాన్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు.

విద్యార్థిని ప్రతిభను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

# విశాఖ భూములు కాపాడుకుందాం


## టీడీపీ భూకేటాయింపులపై అఖిలపక్షం మండిపాటు



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ మునిసిపాలిటీ, పరిసర ప్రాంతాలలో భూఆక్రమణలు, దందాలపై పలువురు మండిపడుతున్నారు. నగర వైకాపా తూర్పు నియోజకవర్గం కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ టీడీపీ విధానాలపై మండిపడ్డారు. లాలూ షాపింగ్ మాల్‌కు అక్రమంగా భూముల కేటాయింపులు ఎలా చేస్తారని విరుచుకుపడ్డారు. గురువారం స్థానిక హెూటల్ మేఘాలయలో అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో ఉన్న భూములు కొందరు ప్రైవేట్ వ్యక్తులకు ధరాదత్తం చేయడం, దురాక్రమణలకు గురి కావడంపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తీరును ఎండగడుతూ, చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా, వైకాపా, ట్రేడ్ యూనియన్ వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. రానున్న రోజులలో హైకోర్టుకు వెళ్తామని, కలెక్టర్‌ను కలుస్తామని, విశాఖపట్నం పరిసరాల భూములను కాపాడుకుందామని తెలిపారు. కార్యక్రమంలో మళ్ల విజయప్రసాద్, గంగారావు, కొయ్య ప్రసాదరెడ్డి, పైడిరాజు, సిపిఎం నాని, ఫరూఖి, రవిరెడ్డి, లోక్‌సత్తా నాయకులు, బోన శివరామకృష్ణ, పాత్రుడు, మొల్లి అప్పారావు, పేర్ల విజయచంద్ర, మంత్రి బాలరాజు, సతీష్ చంద్ర, గుడివాడ అమర్‌నాథ్, కోలా గురువులు, తిప్పల నాగిరెడ్డి, ఉషాకిరణ్, రామకృష్ణా రెడ్డి, జగన్నాథం, చంద్రమౌళి, గరికిన గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించండి

## బయోమెట్రిక్ వినియోగించుకోండి .. మిషన్‌ను ప్రారంభించిన ఆర్‌జెడి తిలక్



విశాఖపట్నం: రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మరియు బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు నోడల్ అధికారి ఓ. మధుసూదనరావు నేతృత్వంలో బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేసినట్లు పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎం. బాలగంగాధర్ తిలక్ తెలిపారు. గురవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగానున్న సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయాలన్నింటిలోను కమిషనరేట్ నుండి డివిజనల్ స్థాయి కార్యాలయాల వరకూ ఈ మెషిన్లు ఏర్పాటు చేయడం జరుగుచున్నదన్నారు.

ప్రజలకు పారదర్శకంగా సకాలంలో మెరుగైన సేవలు అందజేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సమాచార, పౌర సంబంధాల శాఖలో పటిష్టంగా అమలు పర్చడం జరుగుచున్నదన్నారు.

జోన్-1లో పని చేయుచున్న సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది అందరూ వారి కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ మిషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటిస్తూ ప్రతీ రోజు సకాలంలో విధులకు హాజరవ్వాలని, కార్యాలయానికి వచ్చిన వెంటనే బయోమెట్రిక్ అటెండెన్స్‌ను వేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది అందరితో ఆయన బయోమెట్రిక్ అటెండెన్స్‌ను వేయించారు.

ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు వి. మణిరామ్, అదనపు పౌర సంబంధాల అధికారి కె. సుమిత్రాదేవి, సహాయ పౌర సంబంధాల అధికారులు ఎస్.శ్రీనివాసరావు, ఎస్. జానకమ్మ, ఎవిఎస్‌ఐ. శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ వి. శ్రీనివాసరావు, పబ్లిసిటీ అసిస్టెంట్లు కె. వెంకటరావు, డి. భాస్కరరావు, టైపిస్టులు టి. వెంకటరావు, జి.పి. భారతి, రికార్డు అసిస్టెంట్లు పి.డి.ఎస్.ఎన్. మూర్తి, డ్రైవర్లు ఎం.వి. రమణ, ఎ.కన్నబాబు, ఆఫీస్ సబార్డినేట్లు వి. పైడీరాజు, బి. కృష్ణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోటారు బైక్ ఢీ వృద్ధురాలి మృతి...

చోడవరం : చోడవరం-నర్సీపట్నం బి.ఎన్.రోడ్డులో గాంధీ గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాంధీగ్రామానికి చెందిన బొండా లక్ష్మి(64) అక్కడికక్కడే మృతి చెందింది. చింతపల్లి నుండి విశాఖ వెళుతున్న ఓ మోటరుసైకిలిష్టు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చింతపల్లికి చెందిన ఈశ్వర్ కూడా స్వల్పగాయాలతో బయటపడ్డాడు. దీనిపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ నెల 26న శ్రీ విజ్ఞాన్‌లో సామూహిక అక్షరాభ్యాసాలు..

చోడవరం : ఈ నెల 26న వసంత పంచమి సందర్భంగా మండలంలోని గాంధీగ్రామంలోని శ్రీ విజ్ఞాన్‌లో ఉచితంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఎం.ఎం.కె.రాజు గురువారం ఓ ప్రకటనలో తెలియజేసారు. ఇందులో పాల్గొనదలచిన వారు ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూజా సామగ్రి, పలక, బలపం ఉచితంగా అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఫోను నెంబర్లు : 7386748331, 9347626622, 9441370220 సంప్రదించవచ్చునన్నారు.

# హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల అభివృద్దే తెలుగుదేశం ద్యేయం



అచ్యుతాపురం: హరిజన, గిరిజన వెనుకబడిన వర్గాల అభివృద్దే ద్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలో గురువారం దళితతేజం-తెలుగుదేశం కార్యక్రమంలో బాగంగా జగ్గన్నపేట, ఖాజీపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ ఫించన్‌లు, రేషన్ కార్డులు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి రాజాన రమేష్‌కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, ఎఎమ్‌సి చైర్మెన్ దూళి రంగనాయకులు, మండల టిడిపి అద్యక్షుడు జనపరెడ్డి నరసింగరావు, ఖాజీపాలెం సర్పంచ్ పీలా తులసీరామ్, జగ్గన్నపేట సర్పంచ్ మారిశెట్టి మాదురీ రమణబాబు, గుడివాడ జయకుమార్, టిడిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, పిహెచ్‌సి చైర్మెన్ దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే

# రాష్ట్రవ్యాప్త ఆందోళన

- సిహెచ్ నరసింగరావు



విశాఖపట్నం : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మూడవరోజు సమ్మె జయప్రదంగా జరిగింది. కార్మికులంతా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో ప్రభుత్వానికి నిరసనగా స్వచ్ఛభారత్ చేపట్టారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన సమస్యలపై సమ్మెచేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ దానిని అమలు చేయడంలో జాప్యం చేస్తుందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానాన్ని రద్దుచేయాలి, థర్డ్‌పార్టీ విధానాన్ని రుద్దచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి రూ.20లక్షల నష్టపరహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. వీరి సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నాంచు. అలాగే విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు మద్దతుగా రాష్ట్రవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి అమర్‌నాధ్ వచ్చి సంఘీభావాన్ని తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలనే అమలు చేయమని అడుగుతున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. ఈ పోరాటానికి తమ పార్టీ మద్దతు తెలియజేసారు.

కార్మికుల చేపట్టే సమ్మెకు ఎఐటియుసి నాయకులు పడాల రమణ, డివైఎఫ్ఐ నాయకులు యుఎస్.ఎన్.రాజజు, ఎస్ఎఫ్ఐ నాయకులు జి.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ప్రేమచంద్రశేఖర్, సత్యారావు, జెఎసి నాయకులు టి.పరశురాం, శారద, రాఘవి, వి.మహేష్, శివారెడ్డి, కేదారి ఈశ్వరరావు, రామకృష్ణ, శ్రీనివాస్, అవతారం, పరమేష్, జానకి రామకృష్ణ, అచ్చెంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి సాధించవచ్చు



అచ్యుతాపురం: ఆదునిక వ్యవసాయ పద్దతులతో అధిక దిగుబడి సాదించవచ్చునని హరిపాలెం సర్పంచ్ కాండ్రేగుల సూర్యనారాయణ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో బాగవతుల చారిటబుల్ ట్రష్ట్, కెవిసి ఆద్వర్యంలో 30 మంది రైతులకు కూరగాయల సాగు, వాటి మెలకువలపై నెల రోజుల పాటు శిక్షణా తరగతులు హరిపాలెంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాలలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆదారపడి జీవిస్తున్నారన్నారు. వ్యవసాయ మెలకువలపై దృష్ఠి సారిస్తే అధిక దిగుబడులతో పాటు అదనపు ఆదాయం పొందవచ్చునని అన్నారు. తద్వారా రైతుల ఆర్ధిక అభివృద్ధి సాదించవచ్చన్నారు. బిసిటి సంయుక్త కార్యదర్శి టివిఎస్ రామారావు మాట్లాడుతూ వంగ, మిరప, టమోటా తదితర కూరగాయల సాగులో నైపుణ్యం పెంచుకొని అధిక దిగుబడి సాదించవచ్చన్నారు. చిన్నపాటి కమతాల్లో కుడా ప్రణాలికా బద్దంగా వెల్తే అధిక దిగుబడులు సాదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బిసిటి సహ సమన్వయకర్త నేమాని సోమయాజులు, కెవిసి కె.శ్రీకాంత్, కె.శ్రీనివాసరావు, పిఎ నాయుడు, శాంత తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 5వ తేదీన సత్యదేవుని హుండీలు లెక్కింపు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు మార్చి 5వ తేదీన ఉదయం 7-30 ని.లకు తెరచుటకు,సదరు సొమ్మును బ్యాంకులో జమచేయుటకు కార్యనిర్వహనాధికారి ఉత్తర్వులు మేరకు భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.


## మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఇ-టెండర్ల ఆహ్వాన ప్రకటన

**ఎజిఇ(ఐ) ఆర్ & డి, విజ్ఞాన్ నగర్, ఎన్ఎస్‌టిఎల్ కాంప్లెక్స్, విశాఖపట్నం- 530027** వారు భారత రాష్ట్రపతి తరపున భారత రాష్ట్రపతి తరపున సింగిల్ స్టేజ్ రెండు కవర్ బిడ్ విధానంలో ఆన్‌లైన్ రేట్ బిడ్ కోరుచున్నారు.

| క్ర. సం | పనిపేరు | అంచనా ధర | కాంట్రాక్టరు జమచేసిన సొమ్ము | డిడి/బ్యాంకర్ల చెక్కు నుండి టెండరు ఫీజు | బిడ్లు సమర్పించుటకు ముగింపు తేది | ఫైలు నెం |
|---|---|---|---|---|---|---|
| 1. | ఎజిఇ(ఐ) ఆర్ & డి ఎన్ఎస్‌టిఎల్ విశాఖపట్నం పరిధిలో డిఆర్‌డిఎల్ వద్ద అన్ని ఉపకరణములతో సెంట్రల్ వాటర్ కూల్డ్ స్క్రూ ఆధారిత చల్లని వాటర్ ఎయిర్ కండీషనింగ్ ప్యాకేజి యూనిట్ యొక్క కార్యచరణ మరియు నిర్వహణకై సేవల కల్పన. | 6.85 లక్షలు | రూ. 13,700.00 | రూ. 500/- ఎజిఇ(ఐ) ఆర్ & డి ఎన్ఎస్‌టిఎల్, విశాఖపట్నం పేరు మీద | 23.02.2018 లేదా ఆ తరువాత | 8150/ఇ8 |

**సూచనలు:-**

1. మరిన్ని వివరాలకై ఇ-ప్రొక్యూర్‌మెంటు https://defproc.gov.in పోర్టల్‌ను చూడగలరు.
2. టెండర్లు పోర్టల్‌పై మాత్రమే అప్‌లోడ్ చేయబడును. పై వెబ్‌సైట్: https://defproc.gov.in లో రిజిష్టర్ కాబడిన కాంట్రాక్టర్లు తమ బిడ్లును ఆన్లైన్ ద్వారా సమర్పించగలరు. ఇ-టెండరింగ్ పద్ధతిపై నియమ నిబంధనలు మరియు సూచనలకై బిడ్డర్లు అన్ని ఇతర పైన పేర్కొన వెబ్‌సైట్‌లోకి టెండరు ఆహ్వాన ప్రకటనలో చూడగలరు. ఏదేని లేదా అన్ని టెండర్లను ఎటువంటి కారణం తెలుపకుండా తిరస్కరించే అధికారాన్ని డిపార్ట్‌మెంటు వారు కలిగియున్నారు. టెండరుదార్లు ప్రైస్ బిడ్లును (ఎన్ఐటి) నింపేముందు నియమ నిబంధనలు మరియు సూచనలకు జాగ్రత్తగా చదువుకోవలెను. డిజిటల్ సంతకాలు కల్గిలేని ఇ-టెండర్లను ఎలక్ట్రానిక్స్ టెండరింగ్ వ్యవస్థ ద్వారా అంగీకరించబడవు.
3. ఎంఇఎస్‌లో పనులు వేరొకరికి మార్చేందుకు అనుమతించబడదు మరియు కాంట్రాక్టర్లు ఎంఇఎస్‌లో నమోదిత ఇతర సంస్థల అధీనంలో పని చేసేందుకు అనుమతించబడరు.

సం/-
(కరన్ ఆర్ నాయిక్ ఐడిఎస్ఇ)
ఎఇఇ(సివిల్)
ఎజిఇ(ఐ) ఆర్ & డి (వి)

davp **No. 8150/02/E8 Dt. 21 Feb, 2018**

# విజయభాను సంపాదకీయం

## రోబో సోఫియా..

కృత్రిమ మేధపై అవగాహన గల శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మానవులలో విలువలు పెంపొందించడానికి కృషి సాగించాలె తప్ప విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలను అడ్డుకోవడం సబబు కాదు. కలమైనా, ఖడ్గమైనా మానవులు ఉపయోగించుకునే తీరుపై ఉంటుంది. అణుశక్తిని వైద్యం కోసం వాడుకోవచ్చు, మానవ వినాశనానికి ఉపయోగించవచ్చు. విజ్ఞానశాస్త్రం కొత్త పుంతలు తొక్కినప్పుడల్లా దాని పర్యవసానంపై భయాందోళనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కొత్త విజ్ఞాన ఆవిష్కరణలను ఆహ్వానిస్తూనే, వాటిని మానవ పురోభివృద్ధికి ఉపయోగించుకోవడానికి సిద్ధపడాలె. అంతర్జాతీయ సదస్సులకు అత్యుత్తమ వేదికగా అలరారుతున్న హైదరాబాద్ నగరంలో తాజాగా కృత్రిమ మేధపై అంతర్జాతీయ సమ్మేళనం సాగడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ప్రముఖ ఐటీరంగ దిగ్గజాలు రావడంతోపాటు, రోబో సోఫియా ఈ సమావేశాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశంలోనే తొలిసారిగా ప్రపంచ ఐటీ సమ్మేళనాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడం వెనుక తెలంగాణ ప్రభుత్వ కృషి ఉన్నది. ఈ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాస్కాంతో కలిసి హైదరాబాద్ నగరంలో కృత్రిమ మేధ, డేటా విజ్ఞాన విశిష్ట కేంద్రాన్ని ఏర్పాటు చేయ నిశ్చయించడం విశేషం. ఈ ఐటీ సమ్మేళనానికి ప్రేరకులైన రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ చెప్పినట్టు - కృత్రిమ మేధ, డేటా విజ్ఞానం 2025 నాటికి 16 బిలియన్ డాలర్ల పరిశ్రమగా వృద్ధి చెందే నేపథ్యంలో ఇటువంటి విశిష్ట కేంద్రం ప్రాధాన్యం పొందుతున్నది. కొత్త ఆవిష్కరణలకు, పరిశ్రమల పురోభివృద్ధికి, ఉపాధి కల్పనకు ఈ కేంద్రం తోడ్పడుతుంది. రాబో యేరోజుల్లో డేటా విజ్ఞానం అధ్యయనాలకు, రూపకల్పనకు మహాగనిగా మారుతుంది. ప్రతి రంగమూ ఈ డేటా విజ్ఞానాన్ని ఇమిడించుకోకతప్పదు. కృత్రిమ మేధ కూడా విజ్ఞానశాస్త్రంలో, పారిశ్రామిక వ్యవస్థలో, మానవ జీవనంలో అపూర్వ మార్పులను ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాలను ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తూ- భారత సమాజం సాంకేతికను అతి సులభంగా ఒడిసిపట్టుకునే సంస్కృతి గలదని చెప్పడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐటీ ంగాన్ని అతివేగంగా వృద్ధి చేయడంతో పాటు గ్రామీణ జనానికి డిజిటల్ విప్లవాన్ని చేరువ చేయడానికి కృషి చేస్తున్నది. ఈ కృషి ఫలితమే ప్రపంచ ఐటీ సమ్మేళనానికి హైదరాబాద్ నగరాన్ని వేదికగా మార్చింది. రాబోయే రోజులలో కృత్రిమ మేధ పునాదిగా ఏర్పడే పరిశ్రమలలో భారీగా ఉపాధి కల్పన జరిగే సూచనలు ఉన్నాయి. కృత్రిమ మేధ విజ్ఞాన శాస్త్ర, పారిశ్రామిక రంగాలలో సంచలనం సృష్టిస్తుందనడంలో సందేహం లేదు. అయితే యంత్ర మానవుల సృష్టిపై చర్చ ఎంత ఆసక్తిదాయమైనదో, అంత ఆలోచించపదగినది. ఐటీ సమ్మేళనంలో రోబో సోఫియా సృష్టికర్త డేవిడ్ హాన్సన్ వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ చర్చను ముందుకు తీసుకుపోయేవిగా ఉన్నాయి. కృత్రిమ మేధ వల్ల నిజమైన ప్రమాదమేమీ లేదని ఆయన అంటూనే, పరోక్ష హెచ్చరికలను చేశారు. యంత్ర మేధ మానవ మేధను మించి పై చేయి సాధిస్తుందనడానికి ఆధారాలు లేవని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని ఆయన వివరించిన తీరు కూడా గమనార్హమైనది. అరువై ఏండ్ల పరిశోధన తరువాత కూడా రోబోలలో పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడం రాలేదు. జీవులలో ఉండే స్వేచ్ఛా దృక్పథం రోబోలకు ఏర్పడలేదు. విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలు మానవులకు సాధ్యం. కానీ యంత్రాలు వాటికవి చేయలేవు. మానవులు నిర్మించిన మేధపై ఆధారపడి వ్యవహరిస్తాయి అని డేవిడ్ హాన్సన్ వివరించారు. కానీ రోబోల వ్యవహార సరళిపై హాన్సన్ ఇచ్చిన వివరణ మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నది. రోబోలు తమ చర్యల ఫలితం ఎట్లా ఉంటుందనేది ఆలోచించలేవు. ఇదే భయాలకు తావిస్తున్నది. విజ్ఞానానికి భయపడవలదు. కాకపోతే రాబోయే పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలె అని ఆయన అన్నారు. ఈ యంత్ర మానవులను నియంత్రించడం ఎట్లా అనేది ఇప్పుడున్న చర్చ. ఉత్తమమైన యంత్రమానవులను సృష్టించాలనే భావన ఉన్నది. అయితే మానవులలోనే స్వార్థం, మోసం, ప్రేమ, విలువల వంటి భిన్నమైన ఉద్వేగాలు ఉన్నాయి. ఇక ఉత్తమమైన విలువలుగల రోబోలను సృష్టించడం ఎట్లా సాధ్యం అని డేవిడ్ హాన్సన్ ప్రశ్నించారు. హాన్సన్ వివరణను బట్టి యంత్ర మానవులు కాదు, మానవులే అసలు సమస్య అనేది స్పష్టమవుతున్నది. ఎలాన్ మస్క్‌తో సహా పలువురు కృత్రిమ మేధ పట్ల జాగ్రత్తలు అవసరమని హెచ్చరిస్తున్నారు. కృత్రిమ మేధపై, రోబోలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొన్నది. రోబో సోఫియాను గమనిస్తే, రోబోలు మానవులపై తిరుగబడే రోజులు కనుచూపు మేరలో లేవని చెప్పవచ్చు.

# నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ హెచ్చరిక - పలువురు ప్రత్యేకాధికారులకు షోకాజ్ నోటీసులు**
**- సెకండ్ ఎఫ్‌టిఓ జనరేట్ చెయ్యలేదని ఆగ్రహం - జిల్లాకు చెడ్డపేరు తెస్తే ఇంటికే**



విజయనగరం : విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ హెచ్చరించారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరం నుండి మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మురుగుదొడ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు, గృహ నిర్మాణాలు, నాడెప్, క్రీడా మైదానాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేని హౌసింగ్ ఇంజనీర్లపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని హౌసింగ్ పిడిని ప్రశ్నించారు. హౌసింగ్ శాఖ పనితీరువల్లే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 5, 6 ఏళ్ల నుండి ఒకేచోట పనిచేయడం వలన హౌసింగ్ ఇంజనీర్లు సక్రమంగా పనిచేయడం లేదని అటువంటి వారిని బదిలీ చేయడానికి ఫైల్ సిద్ధం చెయ్యాలని పిడిని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖలో ఎస్ఇ పోస్టు ఖాళీగావున్న ఇంజనీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పనిచేసి ప్రతిరరోజు 3.5 కిలోమీటర్లు పూర్తి చేస్తున్నారని అభినందించారు. మెరకముడిదాం, సీతానగరం, జి.ఎల్.పురం, బొబ్బిలి, పాచిపెంట, బొండపల్లి, గరుగుబిల్లి మండలాల్లో ఉపాధిహామీ కూలీలకు కనీస వేతనం అందటం లేదని అన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ప్రైవేటు కార్పొరేట్ సంస్థలలో పనిచేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని, ఉపాధి పనులపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఉపాధి పనులు పురోగతి సాధించడంలో విఫలమైన క్షేత్రస్థాయి స ఇబ్బందికి మొదట షోకాజ్ నోటీసు, రెండవసారి విధుల నుండి తొలగిస్తామన్నారు. ఫిబ్రవరి 5వ తేదవీ నాటికి క్రీడా మైదానాలు పూర్తి చేస్తామని నేటి వరకు పూర్తి చెయ్యలేదని ఉపాధి సిబ్బంది పనితీరు మార్చుకోవాలన్నారు. వారం రరోజుల నుండి ఎఫ్‌టిఓ జనరేట్ చెయ్యటం లేదని ఆర్నమెంట్‌లా కూర్చుంటారా అని గ్రామ ప్రత్యేకాధికారులను ప్రశ్నించారు. మరుగుదొడ్ల నిర్మాణాలు సెకండ్ ఎఫ్‌టిఓ జనరేట్ చెయ్యలేదని మండల ప్రత్యేకాధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సక్రమంగా పనిచెయ్యడం లేదని నిర్లక్ష్యం ప్రదర్శించే సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. ఆర్‌డిఓలు ఎన్ఆర్‌జిఎస్, ఓడిఎఫ్‌పై సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి బి.రాజగోపాల్, ఎస్‌డిసి ఆర్. శ్రీలత, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎన్.వి. రమణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. సునీల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవయస్సు నుండే ఆధ్యాత్మిక విలువలు

**- పరిపాలానాధికారి ఉమామహేశ్వరరావు**

విజయనగరం : నేటి సమాజంలో విద్యార్ధులకు చిన్నవయస్సునుండే ఆధ్యాత్మిక విలువల ఆవశ్యకత వివరించాల్సి ఉందని రామనారాయణం ప్రాజక్టు పరిపాలానాధికారి ఉమామహేశ్వరరావు అన్నారు.

ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో బీసెంట్ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్ధులకు రామనారాయణంలో వివిధ ఘట్టాలపై గల చిత్రాలను చూపి, వాటి విశేషాలను వివరించి అనంతరం వ్రాత పరీక్షను నిర్వహించారు. విద్యార్ధులలో నైతిక విలువలు పెంచేందుకు ఈపరీక్షలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.

అనంతరం విజేతలైన విద్యార్ధులకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో ధ్యానం, దాని విలువలను బోధించే రాజు, సత్యనారాయణమూర్తి, కెనరాబ్యాంకు గుప్తా, ఎం.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా బూత్ కన్వీనర్ల శిక్షణ తరగతులు

విజయనగరం : తెలుగుదేశం ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన, అవినీతి , నిరంకుశపాలన వంటి అంశాలు ప్రజలలోకి తీసుకువెళ్లి తద్వారా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గాల బూత్ కన్వీనర్లుకు రాష్ట్ర వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ సూచించారు. స్థానిక పూల్‌బాగ్‌లోని జగన్నాధ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నుండి ప్రారంభమైన గజపతినగరం, ఎస్.కోట, సాలూరు నియోజకవర్గాల పార్టీ బూత్ కన్వీనర్ల శిక్షణ తరగతులలో ఆయన అతిథిగా పాల్గొని




ప్రసంగించారు. వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుల ఓట్లను అధికారపార్టీ ఓటర్ల జాబితానుండి తొలగించి కక్షపూరిత చర్యలకు పూనుకుంటుందని ఈ విషయంలో బూత్ కన్వీనర్లు శ్రద్ధ వహించి దీనికి అడ్డుకట్ట వేయాలని ఆయనకోరారు. రాష్ట్ర విభజన బిల్లులో చేర్చిన అంశాలు అమలు చేయకుండా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తున్నాయని బొత్స సత్యనారాయణ అన్నారు. టిడిపి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ జన్మభూమి కమిటీల ద్వారా సంక్షేమ పథకాలలో అవినీతికి పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. ఈ శిక్షణ తరగతులలో వై.యస్సార్ సిపి కేంద్రపాలక మండలి సభ్యులు పి.సాంబశివరాజు,వైసిపి జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన శ్రీను), విజయనగరం పార్లమెంటుఅధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, విశాఖ పార్లమెంటు అధ్యక్షులు తైనాల విజయకుమార్, సాలూరు ఎమ్మెల్యే పి.రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, అరకు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.పరీక్షిత్ రాజు, ఐటి విభాగం అధ్యక్షులు మదుసూధనరెడ్డి మాట్లాడారు.

ఇంకా కెవి సూర్యనారాయణరాజు, నెక్కల నాయుడుబాబు, ఏ.కెబి.జోగినాయుడు, డా. సురేష్, అవనాపు విజయ్, చనుమల వెంకటరమణ, కడుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమయం

### దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న
గానివానివలెనె కాంతురవని
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ
విశ్వదాభిరామ వినురవేమ'

... రచయిత
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: అష్టమి రా. 10.05
కృత్తిక ఉ. 10.34 వ.రా. 1.39ల 3.09

శుక్రవారం
23-02-2018

a **మేషం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు.సాంస్కృతిక, సేవా కార్య క్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. c **మిథునం** : మీరు చేసే పను లకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యు లకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యో గులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహుమతులను అందజేస్తారు. మధ్య వర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. మీలోని శక్తి సామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తి కరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యో గస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అను కూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరు ద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి. i **ధనుస్సు** :వ్యాపా రాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజ మాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్యక్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపు తారు. j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యం తరరాలెదుర్కోవలసి వస్తుంది. k **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్ధానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# డిఎంఎఫ్ నిధులు చెల్లించిన తర్వాతే మైన్స్ తవ్వకాలు జరపాలని డిమాండ్



నాతవరం: డిఎంఎఫ్ నిధులు చెల్లించిన తర్వాత మైన్స్ తవ్వకాలు చేయాలని నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్అండ్‌బి రోడ్డులో సుమారుగా 20 టన్నుల పైగా బరువుతో వాహనాలను అడ్డుకట్టవేయాలన్నారు. నాతవరం మండలం సరుగుడు పంచాయతీలో గత కొంత కాలంగా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. మైనింగ్ తవ్వకాలు జరిపే ముందు ఒక టన్నుకు రూ.43 చొప్పున డిఎంఎఫ్‌ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటికి సుమారుగా 5లక్షల మైన్స్ తరలించుకుపోయారన్నారు. కానీ ఇప్పటకి ఒక్క రూపాయి కూడా సరుగుడు పంచాయతీకి రాలేదన్నారు. జనవరి 18, 29 తేదీల్లో నర్సీపట్నం ఆర్డీవోకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే వారు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. కావున మైన్స్ లీజుదార్లను, వాహన యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం నాతవరం హెచ్‌సి గోవిందరావుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు నాయకులు పాల్గొన్నారు.

## హైస్కూల్ ప్రహరీ వద్ద లోతట్టు చదును పనులు

రోలుగుంట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద దెబ్బతిన్న ప్రహరీ వద్ద లోతట్టుగా ఉన్న ప్రాంతాన్ని చదును చేసే పనులను పాఠశాల కమిటీ అధ్యక్షుడు మడ్డు వెంకట సత్యనారాయణ చేయిస్తున్నారు. ఈ ప్రహరీ చుట్టు లోతట్టుగా ఉండటం వలన మురుగునీటి నిల్వలతో ఉండేది. గత నెలలో జరిగిన పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ సమావేశం అనంతరం పరిసరాలను సందర్శించారు. ఈ సమస్యను గుర్తించి తన సొంత నిధులతో దూర ప్రాంతాలను నుంచి మట్టిని సేకరించి ట్రాక్టర్‌పై ఇక్కడకు తరలించి గోతులను కప్పి చదును చేయిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను చదును కావడంతో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జాబ్‌మేళాలో పలువురు విద్యార్థుల ఎంపిక

యలమంచిలి రూరల్: గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలలో 22 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

రెండు రోజుల పాటు ఈ జాబ్‌మేళా ప్రారంభోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఇక్కడ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగాలు కల్పించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. ఐసిఐసిఐ, యురేకో ఫోర్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి 22 మందిని ఎంపిక చేశాయి. ఈ కార్యక్రమంలో పరిశ్రమలకు చెందిన హెచ్‌ఆర్‌లు రాజు, వెంకటేష్, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఉన్నారు.

# బ్యాంకు, ఏటిఎంల్లో నగదు కొరతను తీర్చాలి



నర్సీపట్నం: నర్సీపట్నంలో అత్యధికంగా ఏటిఎంలు, బ్యాంకుల్లో నగదు కొరత తర్చాలని కోరుతూ నర్సీపట్నం ఏఒ ప్రకాశరావుకు సిపిఎం నాయకులు వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు బ్యాంకుల్లో కూడా ఖాతాదారులకు సరిపడా నగదు ఇవ్వడం లేదన్నారు. ఆసుపత్రులు తదితర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున సమస్యను తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నర్సీపట్నం నాయకులు అడిగర్ల రాజు, నాయకులు ఈచెల్లి చిరంజీవి, సాపిరెడ్డి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న మరో ముందడుగులో భాగంగా దళిత తేజం-తెలుగుదేశం కార్యక్రమం



అన్నవరం/తొండంగి....... తూ.గో.జిల్లా తొండంగి మండలం గోపాలపట్నం గ్రామంలో గురువారం చంద్రన్న మరో ముందడుగులో భాగంగా దళిత తేజం-తెలుగు తేజం కార్యక్రమంలో భాగంగా శ్రీ యనమల కృష్ణుడుగారు,యడ్ల బేతాళు డు(రాజా) గారు,గ్రామ సర్పంచ్ యడ్ల సూరిబాబు,ఎంపీటీసీ యడ్ల కృష్ణ గారు దళిత నాయకులు పలివేల రమణ, పెదపాటి రమేష్,పెదపాటి సత్తిబాబు, ఉండ్రాసపు రాంబాబు,మర్లపూడి కొటేష్ మరియు యూత్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుని మార్కెట్ కమిటీ చైర్మెన్ యనమల కృష్ణుడు గారు దళితులను ఉదేశించి మాట్లాడుతూ రూ16 వేల కోట్ల లోటును నెత్తిన బెట్టి మన రాష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విడదీసిందన్నారు.అయితే మన దళితులకు సంక్షేమ పథకాలు కుంటుపడతాయని భయపడాశీ.అలాగే మన బిడ్డలకు ఉద్యోగాలు రావని నిరశపడ్డాం.కానీ,చంద్రన్న తనకున్న అనుభవ,ప్రతిష్ట, కఠోర కష్టంతో సంక్షేమ పథకాలుకు పెద్దపీట వేశారు.కాబట్టి తెలుగుదేశమే అసలైన దళితుల పార్టీ అని గుర్తుచేశారు..అంబేద్కర్ ఆశయం-చంద్రన్న ఆచరణ లో భాగంగా ముందడుగు వేద్దాం అని తెలియజేసారు.

# గిరిజనులకు గనుల నిర్వహణ అప్పగించేందుకు సిద్ధం వారు సొసైటీగా ఏర్పడి మైనింగ్ చేయవచ్చు

**- వారి ఆదాయాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర గనులశాఖ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు వెల్లడి**



విజయనగరం : రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో లభించే ఖనిజాల తవ్వకానికి సంబంధించిన నిర్వహణ బాధ్యతలను ఆ ప్రాంత గిరిజనులకే పూర్తిగా అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నట్టు రాష్ట్ర గనులశాఖ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు వెల్లడించారు. గనుల తవ్వకం ద్వారా గిరిజనుల ఆదాయాలను పెంచే ఉద్దేశ్యంతోనే గనుల నిర్వహణ బాధ్యతలు వారికి అప్పగిస్తున్నట్టు మంత్రి చెప్పారు. గనుల తవ్వకం చేపట్టే గిరిజనులు ముందుగా ఒక సొసైటీగా ఏర్పడి ముందుకు వస్తే వారికి వారు నివసించే ప్రాంత పరిసరాల్లోని గనులను అప్పగిస్తామని, గనుల నిర్వహణలో వారికి తమ శాఖ అధికారుల నుండి పూర్తి సహకారం అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సాలూరు మండలం పెదశెలగాంలో విలేజ్ రికన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.గ్రామీణ్ పథకంలో నిర్మించిన నలభై నివాస గృహాల సముదాయాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదశెలగాం గిరిజనులు తమ పరిసరాల్లోని గనులను నిర్వహించేందుకు ముందుకు వస్తే అనుమతులు ఇస్తామన్నారు. గిరిజనులకు గనుల తవ్వకాల్లో అవసరమైన సాంకేతిక సహకారాన్ని, నైపుణ్యాన్ని గనుల శాఖ అందిస్తుందని చెప్పారు. గిరిజనులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ జీవన ప్రమాణాలు మెరుగుపరచుకొనే ప్రయత్నం చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని తమ జీవనాన్ని మెరుగుపరుచుకొనే దిశగా గిరిజనులు చైతన్యవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# మండల ఇంజనీర్ అలేఖ్యపై ఆగ్రహం

## సర్వసభ్య సమావేశంలో నిలదీసిన ప్రజాప్రతినిధులు



నర్సీపట్నం: మంత్రి అయ్యన్నపాత్రుడు నిధులు ఇచ్చినా పథకాలు ప్రజలకు చేరువ చేయడం లేదని, సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకపోవడం వలన రోడ్లు, అంగన్వాడీ భవనాల రద్దు అయ్యాయని ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిటిసి బోళెం రాంప్రసాద్ తదితరులు మండల ఇంజనీర్ అలేఖ్యను నిలదీశారు. గురువారం జరిగిన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో గబ్బాడలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంపై మాజీ ఎంపిటిసి ఈర్లె రాజుబాబు ఆర్అండ్‌బి ఏఇని నిలదీశారు. ఒక దశలో వివాదం జరిగింది.

ఎంపిపి జోక్యంతో వివాదం సద్దుమనిగింది. వేములపూడిలో మంచినీటి పథకం అందుబాటులో తేవాలని సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి డిమాండ్ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఇ మల్లేశ్వరి తక్షణ చర్యలు చేపడతామన్నారు.

సభలో అధికంగా అధజకారులను, వేములపూడి ఎంపిటిసి, గబ్బాడ మాజీ ఎంపిటిసిలు నిలదీశారు.

ఈ సమావేశంలో ఎంపిడిఒ జయమాధవి, తహసీల్దార్ రమణ, జెడ్పిటిసి సువర్ణలత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 'కృషి' శాస్త్రవేత్తల పర్యటన

రావికమతం: కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి భూసార విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్‌కెపి గౌస్ మట్టవానిపాలెంలో సాగు చేస్తున్న రబీ వరి పంటను పరిశీలించారు. అక్కడ 10 మంది రైతులు 20 ఎకరాల్లో రబీ సాగు చేస్తున్నారు.

ఆ పంటలను పరిశీలించిన ఆయన వరిలో ఐరన్, జింక్‌దాతులోపం, మరో చోట కాండం తొలుచు పురుగు ఉదృతి ఉన్నట్లు గుర్తించారు.

వాటి నివారణకు ఆయా రైతులకు సూచనలు చేశారు. కాండం తొలుచు పురుగు నివారణకు లీటరు నీటికి 2.5మిల్లీలీటర్ల క్లోరిఫైరిఫాస్ పిచికారీ చేయాలన్నారు.

జింకులో పానికి లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సత్తిబాబు, ఉమామహేశ్వరరావు, కె.ధనశ్రీ, ఎ.రామారావు ఉన్నారు.

## శరవేగంగా గుడ్లపల్లి వంతెన పనులు

కొయ్యూరు: బూదరాళ్ల వాసుల రవాణా కష్టాలను తీర్చేందుకు రూ.11కోట్లతో గుడ్లపల్లి సమీప కొండవాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించాల్సిన ఇంజనీరింగ్ సిబ్బంది లేకపోవడంపై నాణ్యతపై అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. గుడ్లపల్లి వంతెనను ప్రభుత్వం డిజాస్టర్ రికవరీ ప్రాజెక్టు నిధులతో నిర్మిస్తున్నది. ఎనిమిది నెలల క్రితమే నిధులు మంజూరు చేసినా వర్షాలు కారణంగా కాంట్రాక్టర్ వేసిన సామగ్రి వరద పాలవడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. వంతెన పనుల వద్ద ఇంజనీరింగ్ సిబ్బంది లేకపోవడంతో స్థానికంగా దొరికే ఇసుకను వాడుతున్నారు. వంతెన స్తంభాలకు నాణ్యమైన ఇనుము వాడాల్సి ఉంది. ఈ వంతెన పూర్తయితే బూదరాళ్ల పంచాయతీతో పాటు మరో 15 శివారు గ్రామాలకు రహదారి సౌకర్యం కలుగుతుంది. ఇంజనీరింగ్ సిబ్బంది దగ్గరుండి వంతెన పనులు చేయించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# పరీక్షలను వాయిదా వేయాలి



నర్సీపట్నం: అఖిలభారతీయ విద్యార్థి పరిషత్(ఏబివిపి) ఆద్వర్యంలో ఆంధ్ర యూనివర్శిటీ పరిధిలో గల డిగ్రీ కళాశాలల పరీక్షలకు వాయిదా వేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి జిల్లా కన్వీనర్ అడిగర్ల సతీష్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్శిటీ, అనుబంధ డిగ్రీ కళాశాలల డిగ్రీ పరీక్షలు నవంబర్ 2017లో జరగాల్సి ఉన్న వీటిని డిసెంబరు చివరి వరకు నిర్వహించారు. దీనికి అనుగుణంగా సెమిస్టర్, సెమిస్టర్‌కి ఆరు నెలలు వ్యవధి గడవకముందే మరలా మార్చి, ఏప్రిల్ నెలలో నిర్వహించడం వలన టైమ్‌టేబుల్ విడుదల చేశారన్నారు. ఈ యొక్క సెమిస్టర్స్‌కు సంబందించి సిలబస్ పూర్తి కాలేదన్నారు. ఒక నెల వ్యవధిలో ఏ విధంగా సిలబస్ పూర్తి చేసి సెమిస్టర్‌కి విద్యార్థులు హాజరు కావాలో అర్థం కాక చాలా ఒత్తిడికి నష్టానికి గురవుతున్నారన్నారు.

## సమాజాన్ని మార్చాలంచే చదువే శక్తివంతమైన ఆయుధము



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో భారత విద్యార్థి ఫెడరేషన్ మరియు ఐక్య ఉపాద్యాయ ఫెడరేషన్ ఆద్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల 3వ తేదీన నిర్వహించిన ప్రజవికాశం పరీక్షలలో విజయం సాధించిన విజేతలకు డా.బిఆర్ అంబేద్కర్ హైస్కూల్ నందు ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు హేమంత్ అధ్యక్షతన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని, మండల వైస్ ఎంపీపీ బొమ్మిడి.సత్తిబాబు మాట్లాడుతూ సమాజాన్ని మార్చాలంటే చదువు ఎంతో ప్రాముఖ్యత అని కావున విద్యార్థులు అందరూ చదువులో ముందంజలో ఉండాలని,అలాగే విద్యార్థులు పోటీ పరీక్షలు వ్రాస్తే తమ విజనమును పెంపొందించుకోవచ్చని అన్నారు.అనంతరం జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగాసూరిబాబు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యారంగంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారము చేస్తూ మరో ప్రక్క విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం ఇటువంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రదానోపాద్యాయులు శ్రీనివాస్ శర్మ,యుటిఎఫ్ నాయకులు పార్ధసారధి, నాని, సత్యప్రసాద్, వెంకటేశ్వరరావు, మూర్తి, సుబ్రహ్మణ్యం, సూరిబాబు,స్దానిక న్యాయవాది రాజాల. చిట్టిబాబు,ఎస్ఎఫ్ఐ నాయకులు శివరాజు, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమాంబ తొలేళ్ల ఉత్సవం



విజయనగరం : స్థానిక మహారాజ సంగీత కళాశాల కూడలిలో ఉన్న ఎల్లమాంబ ఆలయం వద్ద గురువారం తొలెళ్ల ఉత్సవం ఘనంగా జరిగింది. కమిటీ అధ్యక్షుడు కిలారి పైడిరాజు, మిగిలిన కమిటీ సభ్యులు ఆలయానికి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ శాశ్వత ప్రాతిపదికన ఇనుప గేట్లతో ప్రహరీని ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. శుక్రవారం పండగరోజు ఉదయం నుంచి భక్తుల రద్దీ పెరుగుతుందని పూజారులు పేర్కొంటున్నారు. ఆనవాయితీ ప్రకారం శిరిమాను ఉత్సవం, భారీగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద అన్నదానం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

## ఇండియన్ బ్యాంక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

విజయనగరం : స్థానిక రింగ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఇండియన్ బ్యాంక్ నూతన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి బ్యాంకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం కె.ఎస్.సుధాకరరావు, ఇన్‌స్పెక్షన్స్ డిజిఎం ఎస్.రామచంద్రరావు, ఎల్‌డిఎం టి.గురవయ్య, తహశీల్దార్ టి.గోవింద, బ్యాంక్ మేనేజర్ ఎ.రమేష్, బ్యాంక్ సిబ్బంది, పలువురు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు పేర వారిచే
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# వైభవంగా పాఠశాల వార్షికోత్సవం



పరవాడ: పరవాడ మండలము వాడచీపురుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నలభై ఎనిమిదోవ వర్షికోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్ధానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పోల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లడు తూ విద్యర్ధులు సామాజిక మాద్యమాలను వినియోగించుకొని చదువుల్లో పోటీ పడాల న్నారు. పాఠశాల అదనపు భవనం కోసం అరవై ఎనిమిది లక్షలు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాధరావు, ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, మాజి ఎంపిపి మాదంశెట్టి నీలబాబు, స్కూల్ ప్రదానోపాద్యాయులు జగన్ మొహన్ నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటి డైరక్టర్ శ్రీరామూర్తి, పరవాడ మండల టిడిపి అదృక్షుడు బొండా సన్ని దేముడు, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు తధితర్లు పాల్గొన్నారు.



రుషికొండ వద్ద యారాడపాలెం జడ్ పి హైస్కూల్ సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు కావలసిన ఫిజిక్స్, కెమిస్ట్రీ లాబ్ టెక్నిక్‌కు సంబంధించిన పరికరాలను, రసాయనాలను, మొక్కలను సుమారు లక్ష రూపాయల విలువగల పరికరాలను స్కూల్ ప్రధానోపాధ్యాయునికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పివి రావు, సత్యనారాయణ రాజు, వెంకటరావు, అప్పారావు, రాము, సురేంద్ర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## పార్ట్‌నర్‌షిప్ సమిత్ సందర్భంగా

# నగరంలో ట్రాఫిక్ నిబంధనలు

విశాఖపట్నం : హార్బర్ పార్క్ రోడ్డులోని APIIC గ్రౌండ్‌లో Partnership Summit నిర్వహించబడుచున్నందున మరియు ఉప రాష్ట్ర పతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు మరియు విదేశీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నందున, తేది 24.02.2018 నుండి 26.02.2018 వరకు ట్రాఫిక్ నిర్వహణ నిమిత్తము ఈ దిగువ సూచనలను చేయడమైనది.

1. బీచ్ రోడ్డులో కురుపాం టవర్స్ (పెదవాల్తేర్ బస్సు డిపో) జంక్షన్ నుండి కోస్టల్ బాటరీ జంక్షన్ వరకు అదేవిధముగా సి.ఆర్.రెడ్డి, HPCL పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా NTR విగ్రహం జంక్షన్ మరియు పాండురంగాపురం జంక్షన్ల వరకు అవసరమునకు అనుగుణముగా వాహనముల రాకపోకలు నియంత్రించబడును.

2. బీచ్ రోడ్డులో కురుపాం టవర్స్ (పెదవాల్తేర్ బస్సు డిపో) జంక్షన్ నుండి కోస్టల్ బాటరీ జంక్షన్ల మధ్య మరియు సి.ఆర్.రెడ్డి, HPCL పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా NTR విగ్రహం జంక్షన్ మరియు పాండురంగాపురం జంక్షన్ల మధ్య నివసించు నివాశితులు, ఇంతకు ముందు పోలీస్ వారు జారి చేసిన పాసులు గాని లేదా ఐడెంటిటీ ప్రూఫ్ లను పోలీస్ వారికి చూపించి గాని, పాసులు లేని వారు మూడవ పట్టణ ట్రాఫిక్ inspector గారి వద్ద (కాళీ మాత గుడి వద్ద నున్న అవుట్ పోస్ట్ వద్ద ) నుండి పాసులు తీసుకొని తమ యొక్క రాక పోకలు జరుపవచ్చును.

3. తేది 24.02.2018 నుండి 26.02.2018 వరకు కురుపాం టవర్స్ (పెదవాల్తేర్ బస్సు డిపో) జంక్షన్ నుండి కోస్టల్ బాటరీ జంక్షన్ వరకు బీచ్ రోడ్డులో రోడ్డు ప్రక్కన ఎటువంటి వాహనముల పార్కింగ్ కి అనుమతించబడదు.

4. తేది 24.02.2018 నుండి 26.02.2018 వరకు ఈ మార్గములలో భారీ వాహనముల రాకపోకలు, ఇతర ఊరేగింపు కార్యక్రమములు అనుమతింపబడవు. పర్మిషన్లు ఇచ్చినవి కూడా రద్దు చేయబడును.

కావున నగర ప్రజలు మరియు వాహనదారులు పై సూచనలను పాటించి పై తేదిలలో బీచ్ రోడ్డు గుండా కాకుండా ప్రత్యామ్నాయ మార్గములలో ప్రయాణించి Partnership Summit దిగ్విజయముగా నిర్వహించుటలో ట్రాఫిక్ పోలిసు వారికి సహకరించ వలసినదిగా కోరడమైనది.

## "బొబ్బా" దత్తుడు సేవలు ఎనలేనివి

ఆలమూరు : జొన్నాడ గ్రామాభివృద్ధికి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, బొబ్బా సత్యనారాయణ (దత్తుడు) ఎనలేని సేవలు అందించి గ్రామ ప్రజల మనస్సులలో నిలిచిపోయారని ఆయన మృతి గ్రామానికి తీరనిలోటు అని పలువురు వక్తలు అన్నారు. మండల పరిధి జొన్నాడ పంచాయితీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ చాపల రూతియ్య అధ్యక్షతన సంతాపసభ నిర్వహించారు. సభలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ బొబ్బా సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు.

# ఉగాదికి కోఆప్టెక్స్ వారి చేనేత వస్త్రాలు



విశాఖపట్నం : చేనేత వస్త్రాలు వాడకం ద్వారా హుందాతో పాటు ఆరోగ్యం సమకూరుతుందని వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుల గంట్ల శ్రీనుబాబు అన్నారు. సూర్యబాగ్‌లోని తమిళనాడు ప్రభుత్వ చేనేత రంగ సంస్థ కో ఆప్టెక్స్ షోరూంలో ఉగాది సందర్భంగా 2 కొనండి 1 ఉచితంగా పొందండి అనే ప్రత్యేక ఆఫర్‌ను ఆయన ప్రారంభించారు.

# నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా డేవిడ్‌రాజు

యానాం : యానాం నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా పావులూరి డేవిడ్‌రాజును నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 9వ తేదీన ఇందిరాగాంధీ మార్కెట్ కాంప్లెక్స్ నందు గౌరవధ్యక్షుడు పి. వెంకంటేశ్వరరావు, చిక్కాల నాగప్రసాద్‌ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా లంకా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పాడ వెంకటరమణ, సహాయ కార్యదర్శిగా కొట్టపు ఆనందకుమార్, కోశాధికారిగా లంకా శ్రీనివాసులను కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావును క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన కార్యవర్గం ఎంపిక నాయీబ్రాహ్మణ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా సభ్యులు మంత్రి మల్లాడిని ఘనంగా సత్కరించారు.

## కాకతీయ రిపోర్టర్ సూరిబాబుకు మాతృవియోగం

అమలాపురం : అమలాపురం కాకతీయ విలేకరి సూరిబాబు(సునామి)కు మాతృవియోగం, కడలి సత్యవతి(75) గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సత్యవతి గురువారం మధ్యాహ్నాం 3గం..లకు ఆమె స్వస్థలం అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామంలో తుది శ్వాసవిడిచారు.సత్యవతికి 5గురు కుమారులు.సత్యవతి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

# అవంతీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల లో మూడు కంపినీలు ఇంజినీరింగ్ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 512 మంది పాల్గొన్నారు. ముందుగా అన్ లైన్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో 200 మంది అర్హత సాధించారని వీరికి వ్యక్తిగత ఇంటర్వ్యూలు త్వరలో నిర్వహిస్తారని కళాశాల ప్లేస్ మెంట్ అధికారి టి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ టి,కృష్ణయ్య పర్యవేక్షించారు. అర్హత సాధించిన విద్యార్థులను, కళాశాల వైస్ ప్రేసిడెంట్ ఎం.వి.వి.ఎస్.నంధిష్, జనరల్ సెక్రెటరీ ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఇ.శ్రావణ కుమార్ డైరెక్టర్లు ఎ.చంద్రశేఖర్, ఎస్.వి.రాఘవరావు అభినందించారు.

## నేడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం

సబ్బవరం : సబ్బవరం మండలంలోని టిడిపి కార్యాలయంలో ఈ నెల 23న ఉదయం 9.30 గంటలకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించబడునని సబ్బవరం మండల టిడిపి అధ్యక్షుడు ఎం. మహాలక్ష్మీనాయుడు గురువారం విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ సమావేశానికీ అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి, నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు అప్పల నాయుడు పాల్గొని వారి అధ్యక్షతన జరుగుతున్నదని తెలిపారు. కావున జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు, హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు.

## భీమిలి మండలంలో జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం



భీమునిపట్నం : భీమిలి మండలం పెదనాగమయ్య పాలెం, నగరపాలెం, గ్రామాల్లో జాతీయస్థాయి పర్యవేక్షణ బృదం నోడల్ అధికారి డాక్టర్ ఎం.పి.బొరాయిన్ సభ్యులు ప్రొఫెసర్ .శివ ప్రగాశమ్ అధ్వర్యంలో కేంద్ర బృదం గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పధకాలు అమలు తీరు సమీక్షించారు వీరితో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వి.రమేష్ ఎం.పి.డి.ఓ కె.హరిప్రసాదరావు, హోసింగ్ ఇ ఇ శ్రీనివాసరావు , డి ఇ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## 26న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆలమూరు : ఈ నెల 26న స్థానిక రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అన్నిరకముల ఆరోగ్య భీమాదారులకు ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు పి. శ్రీనివాసరావు, కార్యదర్శి వి. సత్యనారాయణ మూర్తిలు తెలిపారు. గురువారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, ఆలమూరు వారి ఆధ్వర్యంలో అకీరా కంటి ఆసుపత్రి, రాజమండ్రి వారిచే నిర్వహించబడు ఈ శిబిరంలో కంటికి సంబందించిన వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించబడునని, పధకంలో అనుమతించబడిన వారికి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయబడునని వారు తెలిపారు.

# వ్యాధుల నిర్మూలనపై అప్రమత్తత అవసరం

యానాం : విద్యార్థులు నిత్య చదువుల్లో మునిగితేలుతూ బాహ్య విషయాలపై అవగాహన ఏర్పర్చుకోకపోతే పలురకాల వ్యాధులవలన కష్టాలు ఎదుర్కోవలసి వస్తుందని చేంజ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కె.ఏసుదాసు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెడ్ రిబన్ క్లబ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వక్తలు ఏసుదాసు, ఆరోగ్యశాఖ డిడి ఎంవిఎస్ ప్రసాద్ డాక్టర్ శివగాయత్రి, సయ్యిద్ అబిబుల్లా, నున్నారామకృష్ణ బృంద మాట్లాడుతూ ఎయిడ్స్ అంటించుకున్న వ్యాధి తప్ప అంటు వ్యాధి కాదని క్షణికావేశంతో చేసే పనుల వలన కుటుంబాలు ఎలా విఛిన్నమయ్యేది వివరించారు. ఈ సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సోలన్ అధ్యక్షత వహించారు. పాలిటెక్నిక్ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు రక్తదానంపై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి యానాం పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త చింతపల్లి కృష్ణసుధాకర్ కార్యని ర్వాహకఅధికారి లక్ష్మీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.




గురువారం గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌వారి బాల్యం విద్యా కేంద్రం స్కూల్‌లో ఎన్‌రిచ్ సంస్థ వారి ఆధ్వర్యంలో పిల్లలకు మధ్యాహ్నాం భోజనం ప్లేట్లు, స్వీట్సు మరియు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిటార్డ్ జివిఎంసి యుసిడి ఆఫీసర్ పి రంగాచారి, సంస్థ అధ్యక్షుడు ఎం. తిలక్‌పట్నాయక్, టీచర్ లక్ష్మి, సంస్థ సభ్యుడు ఎన్.కిరణ్ పాల్గొన్నారు.

# గంటాను విమర్శించే హక్కు లేదు



భీమునిపట్నం : వైఎస్సార్, కాంగ్రెస్ పార్టీ నాయకులుకు గంటాను విమర్శించే హక్కు లేదని తగరపువలస పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పల రమేష్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంటా భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఎన్నో అభివృద్ధి పనులు చేయడం చూడలేక వైఎస్సార్, కాంగ్రెస్ గంటాను విమర్శిస్తున్నారనీ చెప్పారు. గంటా ఒకసారి ఒక దగ్గర పోటీ చేయడం, మరోసారి వేరేచోటుకు మాప్రోవడం అన్న మాటలకు ఆయన సమాధానంగా తెలిసిన వ్యక్తి ఆప్రాంతంలో పోటీ చేయడం గొప్పకాదు తెలియని వ్యక్తి పోటీ చేసి గెలుపొందడమే ఘనత అనీ తెలిపారు. అంతేకాదు చిట్టివలస జ్యూట్ మిల్ తెరిపించడానికి గంటా చాలా కృషి చేస్తున్నారని ఈనెల 27న మేనేజర్ బజూరియాను కలెక్టర్ ఆఫీసు కు పిలిపించి మాట్లాడనన్నట్లు చెప్పారు. తెలియకుండా ఈ విధంగా నిందలు వేయడం తగదనీ అన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షు లు రవ్వవెంకటరావు మాట్లాడుతూ గంటా దళితులపై సవతి ప్రేమ చూపిస్తారనీ అనడం చాలా విడ్డూరంగా ఉందనీ తెలిపారు. దళితు లకు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నది తెదేపా ప్రభుత్వమేననీ తెలిపారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు 25, 26వవార్డుల లో 72ఇళ్ళు వచ్చి నప్పుడు ఎస్ సి వాళ్ళకు ఎన్ని ఇచ్చారో లెక్కలు చూపాలనీ చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో తెదేపా నాయకులు చిలకా నర్సింగరావు, దేవుళ్ళు, రామారావు, టొంపల సూరిబాబు, టి.అప్పల రాజు, వాడ్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు బంగారు పాదాలు బహూకరణ



రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లిలో వేంచేసియున్న కోనసీమ తిరుపతి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి కోరిన కోర్కెలు తీరిన తరువాత భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. అదే విధంగా కొత్తపేటకు చెందిన బొరుసు పూర్ణ చంద్ర కళావతి కుటుంబ సభ్యులు వెంకన్నను దర్శించుకొని స్వామి వార్కి బంగారు పాదాలు బహూకరిం చారు. వీరికి ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజులు స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేసారు.

## ప్రజలకు చేరువలో ట్రాన్స్‌పోర్టు సేవలు

- కమీషనర్ డా॥ వెంకటేశ్వరరావు

ఆలమూరు : ప్రజలకు చేరువలో ట్రాన్స్‌పోర్టు సేవలను అందించడానికి ఆన్‌లైన్ సేవా కేంద్రాలను ప్రారంభించుచున్నట్లు ఏ.పి.ఆర్.టి.ఏ. కమీషనర్ డా॥ ఎస్. వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం, ఆలమూరులో గురువారం నాయుడు నాగేంద్ర ప్రసాద్ మేనేజ్‌మెంటుతో ఆర్. టి. ఏ. ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ సంజీవకుమార్, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, తాతపూడి మాజీ సర్పంచ్ రాజారావు, తాళ్ల డేవిడ్, యాళ్ల నరసింహ మూర్తి, కొపనాతి శ్రీనివాసు, పేరాబత్తుల భాస్కర రావు, చంద్రరావు, లంకే యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కళ్యాణం ఘనంగా నిర్వహిద్దాం



రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇలవేల్పు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిద్దామని అమలాపురం ఆర్డీఓ వెంకటరమణ అన్నారు. గురువారం ఆలయం వద్ద వివిధ శాఖాధికార్లతో కళ్యాణ మహోత్సవాలు సందర్భముగా మొదటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఆర్డీఓ మాట్లాడుతూ కళ్యాణోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరూ సమిష్టి కృషితో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా భక్తులకు త్రాగునీరు, వసతి, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సంబందించిన శాఖాధికార్లు ఏర్పాట్లు చేయాలన్నారు. మార్చి 26 నుండి ఏప్రియల్ 1 వరకు జరుగు కళ్యాణోత్సవాలు ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, పారిశుద్య కార్మికులు, విద్యుత్ కార్మికులతో సంబందిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కళ్యాణ మహోత్సవాలకు సుమారు 5 లక్షల మంది భక్తులు స్వామి వార్ని దర్శించుకునేందుకు వస్తారని అధికారులు అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. కళ్యాణోత్సవాలు సందర్భముగా గ్రామంలో మద్యపానం, మాంసం, చేపలు విక్రయాలు నిషేదించాలని అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కళ్యాణోత్సవాలపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఆలయ చైర్మన్, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజులు చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులను వివరించారు. కళ్యాణోత్సవాలపై రెండో సమావేశాన్ని మార్చి 3న నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముందుగా ఆర్డీఓ వెంకటరమణ, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిలు స్వామి వార్ని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సమావేశంలో తహశీల్దారు వరదా సుబ్బారావు, ఎమ్‌పిడిఓ ఝాన్సీ, సిఐ. బొక్కా పెద్దిరాజు, ఆర్డీసి డిఎమ్, ఉత్సవ కమిటీ సభ్యులు, జెడ్‌పిటిసి మద్దూరి సుబ్బలక్ష్మి, చిలువూరి బాపిరాజు, ఆలయ పర్యవేక్షకులు, సాయిరామ్, శివ, ప్రధాన అర్చకులు ఖండవల్లి ఆదిత్య అనంత శ్రీనివాస్, చక్రవర్తి, ఇతర ఆలయ అర్చక బృందం, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడాలా? వద్దా? అది కోహ్లీ ఇష్టం..

## బీసీసీఐ



న్యూఢిల్లీ: వచ్చే నెల 6 నుంచి 18 వరకు శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ-20 టోర్నీలో పాల్గొననున్న భారత జట్టును ఎంపిక చేసేందుకు ఈ వారాంతంలో ఎమ్మెస్కే ప్రసాద్ ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీ భేటీ కానుంది. భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య ఈ టోర్నీ జరగనుంది.

ఈ టోర్నీలో కోహ్లీ ఆడాలా? లేదా? అన్నది అతడి ఇష్టానికే వదిలేస్తున్నట్టు బీసీసీఐ పేర్కొంది. అతడు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా ఓకే అని తెలిపింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టూర్‌లో ఉన్న కోహ్లీ అన్ని మ్యాచ్‌లు ఆడాడని, కాబట్టి, ముక్కోణపు సిరీస్‌లో తనకు విశ్రాంతి కావాలని కోరుకుంటే తీసుకోవచ్చని వివరించింది.

ఈ సీజన్‌లో ఇదే చివరి టీ20 టోర్నీ కాబట్టి అతడు ఆడడానికే మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నట్టు పేర్కొంది. ట్రై సిరీస్ తరువాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి ముందు ఎలాగూ 15 రోజుల విశ్రాంతి ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. కోహ్లీ విశ్రాంతిపై సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్‌ను వివరణ అడిగినప్పుడు స్పందించేందుకు ఆయన నిరాకరించారు. ఈ టోర్నీలో భువనేశ్వర్ కుమార్, బుమ్రాలకు విశ్రాంతి కల్పించే అవకాశం ఉంది.

# జగన్ ఆస్తుల కేసులో మోదీకి నోటీసులు..!

ఢిల్లీ : జగన్ ఆస్తుల కేసు కేంద్రానికి చిక్కులు తెచ్చి పెట్టింది. ఈ కేసులో అంతర్జాతీయ న్యాయస్థానం భారత్‌కు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఇందూ టెక్ జోన్ ఐటీ కేసుతో తాము భారీగా నష్టపోయామని... న్యాయం చేయాలని కోరుతూ మారిషస్ ప్రభుత్వం నెదర్లాండ్స్‌లోని ఆర్బిట్రేషన్ కోర్టును ఆశ్రయించిందట. సీబీఐ కేసుతో ఇందూ టెక్ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఈ దెబ్బకు తమకు భారీ నష్టాలు వచ్చాయని... 50 మిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇప్పించాలని కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ప్రభుత్వానికి ప్రధాని మోదీ పేరుమీద నోటీసులు వచ్చాయని సమాచారం. అలాగే ఆర్థిక, వాణిజ్య, న్యాయ, పట్టణాభివృద్ధిశాఖల మంత్రుల్ని ప్రతివాదులుగా చేర్చినట్లు వార్తలొస్తున్నాయి. తాజా వ్యాఖ్య ఇందూ టెక్ జోన్ ఐటీ సెజ్ కేసులో జగన్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి సహా పలువురిపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. దీంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు ఈ ఇందూ టెక్ జోన్ ఐటీ సెజ్ కేసులో జగన్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి సహా పలువురిపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. దీంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు ఈ జోన్‌లో మారిషస్‌కు 49శాతం వాటా ఉంది. ఐటీ సెజ్ కోసం మారిషస్‌కు చెందిన కరీసా ఇన్వెస్ట్‌మెంట్స్ మొత్తం రూ.115 కోట్లు పెట్టుబడి పెట్టింది. మారిషస్ నోటీసులు పంపిన అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం కూడా ధృవీకరించిందట. సీబీఐ, ఈడీ కేసులు పెండింగ్‌లో ఉన్నందున తమ పెట్టుబడుల ఒప్పందానికి రక్షణ లేకుండా పోయిందంటూ నోటీసులు పంపించినట్టు తెలుస్తోంది.

# ఉన్నత లక్ష్యాలు, నిరంతర శ్రమ విజయానికి సోపానాలు

- వినూత్న ప్రయోగాలతో వస్తే ప్రపంచానికి పరిచయం చేస్తాం
- ఏపీ నుండి నోబుల్‌కు ఎంపికైన వారికి వంద కోట్ల నజరానా

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖ సిటీ : నోబుల్ బహుమతులు అందుకున్న వారు సైతం చిన్న చిన్న ప్రయోగాలతోనే ఆ స్థాయికి చేరుకున్నారని, వినూత్న ఆలోచనలతో వచ్చే వారిని ప్రోత్సహిస్తామని, ప్రపంచ స్థాయికి తీసుకువెళతామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చిన్నవాల్తేరులో నున్న కోటక్ సెల్ఫియన్ పాఠశాలలో మంత్రి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎంపిక చేసి 346 మంది బాల శాస్త్రవేత్తలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమంగా నిలిచిన ప్రదర్శనలను జాతీయ స్థాయికి పంపుతామని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో నిరంతరం కష్టపడితే విజయం వారి సొంతమౌతుందని అన్నారు. గతంలో నోబెల్ బహుమతులు పొందిన వారంతా తొలుత చిన్న చిన్న ప్రయోగాలతోనే మొదలుపెట్టారని, వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే వారిని ప్రభుత్వపరంగా ప్రోత్సహిస్తామని అన్నారు.






ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికయిన వారి కోసం వంద కోట్ల రూపాయల నజరానా ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. సమాజాన్ని మార్చే శక్తి విద్యకే ఉందని, విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెట్టవేస్తోందని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు ఒకప్పటి శాస్త్రవేత్తల కృషి ఫలితమేనని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనకు పదును పెడితే పాఠశాల ప్రాంగణంలోనే బంగారు భవిష్యత్తు మొదలవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేసీ-2 డాక్టర్ ఎ. సిరి, ఎస్ఇఆర్‌టి ప్రతినిధి లక్ష్మీ వాట్స్, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి, సర్వశిక్షా అభియాన్ పిఓ శివప్రసాద్, కోటక్ సెలయన్ పాఠశాల ప్రతినిధి రవి, ఉప విద్యాశాఖాధికారి రమణ, 13 జిల్లాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు.

# ఐవైఆర్ కృష్ణారావుపై ఏపీ సర్కార్ వేటు



అమరావతి: ఏపీ అర్చకులు, ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఛైర్మన్‌గా ఉన్న మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావుకు ఏపీ ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఐవైఆర్ కృష్ణారావును ఆ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సీఎం చంద్రబాబుపై కృష్ణారావు తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

బ్రాహ్మణులను సీఎం నిర్లక్ష్యం చేస్తున్నారని, వారిని పట్టించుకోవడం లేదని ఆరోపణలు చేశారు. కృష్ణారావు వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని ఇరుకునపడేశాయి. దీంతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది.

# మరోసారి రెచ్చిపోయిన పాక్

శ్రీనగర్: పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కాల్పులకు తెగబడింది. అయితే ఇప్పటివరకు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఉదయం బారాముల్లా జిల్లా యురి సెక్టార్‌లోని హాజీపీర్ ప్రాంతంలో పాక్ సైనిక మూకలు ఏకపక్షంగా నియంత్రణరేఖ వెంబడి ఉన్న భారత సైనిక పోస్టులే లక్ష్యంగా కాల్పులు జరిపినట్లు సైనికాధికారులు తెలిపారు. భారత జవాన్లు ప్రత్యర్థులకు అదే స్థాయిలో బదులు ఇచ్చినట్లు వారు వెల్లడించారు.

# వరంగల్‌లో మోనోరైలు బృందం

## ప్రాజెక్ట్ అధ్యయనానికి శ్రీకారం



వరంగల్: ట్రైసిటీలు వరంగల్, హన్మకొండ, కాజీపేటను కలిపేందుకు మోనోరైలు ప్రాజెక్ట్‌ను చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా స్విట్జర్లాండ్‌కు చెందిన ఇంటమిన్ ట్రాన్స్‌పోర్టేషన్ సంస్థ బృందం గురువారం నగరంలోని హన్మకొండకు చేరుకున్నది. వారికి నగర మేయర్ నన్నపునేని నరేందర్ ఘన స్వాగతం పలికారు. మోనోరైలు ప్రాజెక్టు అధ్యయనానికి వాళ్లు నగరానికి వచ్చారు. హన్మకొండ నుంచి ఖిలా వరంగల్ వరకు ఉన్న రోడ్డును ఈ బృందం పరిశీలించింది.

# సీఎం యోగికి హైకోర్టులో ఊరట

అలహాబాద్ : ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు అలహాబాద్ హైకోర్టులో గురువారం ఊరట లభించింది. గోరఖ్‌పూర్‌లో 2007లో జరిగిన అల్లర్లలో ఆయన పాత్రపై మరోసారి దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తోసిపుచ్చింది. 2007 జనవరి 27న గోరఖ్‌పూర్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో ఓ వ్యక్తి మరణించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటన అనంతరం యోగి ఆదిత్యనాథ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినట్లు ఎఫ్ఐఆర్ పేర్కొందని, ఈ అల్లర్లలో యోగి ఆదిత్యనాథ్ పాత్రపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని పిటిషనర్ కోరారు.

# ఆస్పత్రి నుంచి అసెంబ్లీకి పారికర్..

పనాజీ: గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబయిలోని లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఆస్పత్రిలో ఉన్న సమయంలో పారికర్ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని రకరకాల వదంతులు వచ్చిన సంగతి తెలిసిందే.

డిశ్చార్జ్ చేసిన అనంతరం గోవాకు వచ్చిన పారికర్ వెంటనే అసెంబ్లీకి వెళ్లారు. ఆస్పత్రి నుంచి వచ్చిన కొన్ని గంటల్లోనే ఆయన అసెంబ్లీకి వచ్చి గోవా రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

62 ఏళ్ల పారికర్ క్లోమ గ్రంథికి సంబంధించిన సమస్యతో ఫిబ్రవరి 15 నుంచి ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఇన్‌ఫెక్షన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు ఆయనకు సూచించారు.

పారికర్ ఆస్పత్రిలో ఉన్న సమయంలో పలు వదంతులు రాగా అవన్నీ పార్టీ ఖండించింది. ప్రధాని నరేంద్ర మోదీ పారికర్‌ను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన సంగతి తెలిసిందే.




# అమెరికాలో జాత్యహంకార వాదులతో బహుపరాక్

## వర్ణ వివక్షతపై తొలి తెలుగు పుస్తకావిష్కరణ



సాగర్‌నగర్ : అమెరికాలో వర్ణ వివక్షత, తుపాకీ సంస్కృతి పెరుగుతున్న నేపథ్యంలో జాత్యహంకార వాదులతో అమెరికాలో కాలు పెట్టే యువతరం జాగ్రత్తగా ఉండాలని ప్రవాస భారతీయుడు, మిహిర్ మొబైల్స్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు జాని నేమాన విజ్ఞప్తి చేశారు. గత 25 సంవత్సరాలుగా అమెరికాలో నివాసం ఉంటున్న ఆయన ఇటీవలి సంఘటనలతో పాటు గత ఏడాది అమెరికా జాత్యహంకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగుతేజం కూచిబొట్ల శ్రీనివాస్ దురాగతాన్ని దృష్టిలో ఉంచుకుని స్వయంగా రచించిన 'అమెరికాలో విదేశీయుడు' గ్రంథ ఆవిష్కరణ సభలో గురువారం ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసి అమెరికాలో అడుగు పెట్టిన తనకు ఎదురైన సంఘటనలతో పుస్తక రచన చేసినట్లు ఆయన తెలిపారు. తన పుస్తకాన్ని కూచిబొట్ల శ్రీనివాస్‌కు అంకితం ఇచ్చిన నేమాని తీపి కలలకు రూపమిచ్చిన పుడమిగా నమ్మి ఆశల మూటలను మదిలో నింపి అమెరికాకు వెళ్ళిన కూచిబొట్ల శ్రీనివాస్ తెల్లవారి జాత్యహంకారం తూటాలకు నేలకొరిగాడని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రభుత్వం వచ్చిన అనంతరం అమెరికాలో జాతి వివక్షత ఎంత తీవ్రంగా ఉందో ఆయన వివరించారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం, ఉద్యోగావకాశాల కోసం అమెరికాకు వచ్చే యువతరం వర్ణ వివక్షత పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. 'పుస్తకావిష్కరణ చేసిన గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ భారతీయులంటే అమెరికన్‌లకు ప్రత్యేక అభిమానమని అయితే ఇటీవల సంఘటనలు, హింసాత్మక చర్యలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి మాట్లాడుతూ అమెరికాలో వేలాది మంది గీతం విద్యార్థులు వివిధ సంస్థలలో పని చేస్తున్నారని, గానం పేరిట గీతం పూర్వ విద్యార్థి సంఘం అక్కడి కార్యకలాపాలు సమీక్షిస్తోందన్నారు. అమెరికాలో ఉన్నత స్థానాలలో ఉన్న భారతీయులు మాతృభూమి పట్ల పెట్టుబడుల రూపంలో అభిమానం చూపాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ (దక్షిణ) శాసనసభ సభ్యుడు వాసుపల్లి గణేష్‌కుమార్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ పుస్తక రచయిత నేమానిని అభినందించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# గుండు హనుమంతరావు కొడుకును దత్తత తీసుకున్న బ్రహ్మానందం



ప్రముఖ తెలుగు సినీ హాస్య నటుడు గుండు హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. హనుమంతరావు మరణంతో అతడి తనయుడు ఆదిత్య శోకసముద్రంలో మునిగి పోవడం అందరినీ కలిచి వేసింది. ఇప్పటికే తల్లిని, సోదరిని కోల్పోయిన ఆదిత్య ఇపుడు తండ్రి మరణంతో మరింత క ృంగిపోయాడు. ఎవరూ లేని అనాదగా మారిన ఆదిత్యను ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నటుడు దత్తత తీసుకోవడానికి ముందుకు రావడం చర్చనీయాంశం అయింది. దత్తత తీసుకున్న ఆ స్టార్ ఎవరు? గుండు హనుమంతరావు తనయుడు ఆదిత్యను దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చిన ఆ స్టార్ మరెవరో కాదు.... టాలీవుడ్ టాప్ కమెడియన్ బ్రహ్మానందం. గుండు హనుమంతరావుకు అత్యంత సన్నిహితుల్లో బ్రహ్మానందం ఒకరు. ఆ బాధ్యతలు నేనే చూసుకుంటాను ఆదిత్య చదువు బాధ్యతలతో సహా అతడి పెళ్లి బాధ్యతలు తానే దగ్గకుండి చూసుకుంటానని బ్రహ్మానందం మాట ఇచ్చినట్లు తెలుస్తోంది. హనుమంతు కొడుక తన కొడుకుతో సమానమని, అతడికి ఏ లోటూ రాకుండా చూసుకుంటానని బ్రహ్మీ చెప్పినట్లు సమాచారం. ఆదిత్య సెటిలయ్యే వరకు ఆదిత్య బాగా చదువుకుని, ఏదైనా ఉద్యోగం సంపాదించి పెళ్లి చేసుకుని జీవితంలో సెటిలయ్యే వరకు తన తోడ్పాటు ఉంటుందని, ఈ విషయంలో ఆదిత్య ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బ్రహ్మానందం భరోసా ఇచ్చారట.

# అదితిరావుతో సుధీర్‌బాబు సమ్మోహనం..

సుధీర్‌బాబు, బాలీవుడ్ నటి అదితిరావు హైదరీ జంటగా మోహనక ృష? ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక క ృష?ప్రసాద్ నిర్మిస్తోన్న చిత్రానికి సమ్మోహనం అనే పేరును ఖరారు చేశారు.

4.41గంటలకు టైటిల్‌ను ప్రకటించారు. చిత్ర దర్శకుడు మోహనకృష? ఇంద్రగంటి మాట్లాడుతూ.. సమ్మోహనం అంటే మంత్రముగ్ధులని చేసే ఒక అందమైన ఆకర్షణ. ఒక మ్యాజికల్ ఎట్రాక్షన్. మా చిత్రంలో హీరో హీరోయిన్ల మధ్య సమ్మోహనకరమైన రొమాన్స్ ఉండటంతో పాటు మిగతా పాత్రలకి ఉండే విభిన్నమైన ఆకర్షణలు మెప్పిస్తాయి అని అన్నారు. నవతరం ప్రేమకథా చిత్రం ఓ కొత్త పోకడ ఉన్న నవతరం ప్రేమకథా చిత్రంగా ఉంటూనే ఆద్యంతం హాస్యం, సజీవమైన కుటుంబ బంధాలు, ఉద్వేగ భరిత సన్నివేశాల సమాహారంగా సమ్మోహనం చిత్రం తెరకెక్కుతోంది అని ఇంద్రగంటి అన్నారు.

# చిత్రభాను

## నేను వర్జిన్ ...



ఈ రోజుల్లో పెళ్లికి ముందే వర్జినిటీ కోల్పోవడం అనేది సర్వసాధారణమైన విషయం. మెట్రో సిటీల్లో అయితే యువతీయువకులు పెళ్లికి ముందే కలిసి సహజీవనం చేస్తున్నారు. అంతా సవ్యంగా సాగితే పెళ్లి చేసుకోవడం, లేకుంటే విడిపోయి మరొకరిని చూసుకోవడం లాంటివి తరచూ వింటున్నారు. ఇక సినిమా సెలబ్రిటీల విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇంటర్వ్యూలు, చాట్ షోలలో నటీనటులు 'వర్జినిటీ', 'ఫస్ట్ లవ్', 'ఫస్ట్ కిస్' లాంటి అంశాలపై ప్రశ్నలు సైతం సినిమా సెలబ్రిటీలు ఫేస్ చేయాల్సి వస్తోంది. కొన్ని టీవీ చాట్ షోలు, ఇంటర్వ్యూలలో 'మీరు వర్జినిటీ ఎప్పుడు కోల్పోయారు?' అంటూ మొహం మీదే అడిగేస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అమైరా దస్తూర్ కూడా ఇలాంటి ప్రశ్న ఒకటి ఎదురుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సందర్భంగా ఆమె ఎదురు సమాధానం ఇవ్వడం హాట్ టాపిక్ అయింది.'మీరు మీ వర్జినిటీ ఎప్పుడు కోల్పోయారు?' అనే ప్రశ్నకు అమైరా దస్తూర్ స్పందిస్తూ...... 'నేను వర్జినిటీ కోల్పోయాను అని మీకు ఎవరు చెప్పారు?' అంటూ అమైరా మండి పడ్డారు. వర్జినిటీ కోల్పోవడం లాంటిది జరిగితే అది కేవలం పెళ్లి తర్వాతే.... పెళ్లికి ముందు హద్దులు దాటి సెక్సులో పాల్గొనడం లాంటివి తనకు ఇష్టం ఉండదు అని ఈ సందర్భంగా అమైరా దస్తూర్ తేల్చి చెప్పారు. అమైరా దస్తూర్ లేటెస్టుగా రిలీజైన 'మనసుకు నచ్చింది' చిత్రంలో హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. మంజుల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమె నిత్య అనే పాత్రలో నటించారు. ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. అమైరా దస్తూ ఇప్పటి వరకు బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ చిత్రాల్లో నటించినా ఏ సినిమా కూడా కలిసి రాలేదు. ఆమె నటించిన ఇసాఖ్, మిస్టర్ ఎక్స్, అనేగన్, కుంగ్ ఫూ యోగాతో పాటు తాజాగా విడుదలైన 'మనసుకు నచ్చింది' చిత్రం కూడా బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాలు సాధించలేక పోయింది.

# స్వాతంత్ర్య సమర స్ఫూర్తి ప్రదాత ఉయ్యాలవాడకు ఘన నివాళి



కాకినాడ : భారతదేశ తొలి స్వాతంత్ర్య సమర స్ఫూర్తి ప్రదాత, తెలుగు పౌరుషానికి ప్రతీక అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి పలువురు ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. కాకినాడ సూర్యారావుపేట, లచ్చిరాజువారివీధిలోని యోగి వేమన మందిరంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నరసింహారెడ్డి 170వ వర్ధంతి సందర్భంగా ప్రముఖులు నివాళులు అర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. పూలమాలలతో పుష్పాలతో, ధూపదీపాలతో ఘనంగా అలంకరించారు.ఉయ్యాలవాడ అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు.

రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధి బసా ఆంజనేయరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెడ్డి ప్రతినిధి ఎనిమిరెడ్డి మాలకొండయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భముగా మాలకొండయ్య మాట్లాడుతూ ఉయ్యాలవాడ పేరిట పోస్టల్ స్టాంపును ముద్రిస్తామన్నారు. తన పద్యాలతో సమాజాన్ని జాగృతం చేసిన శ్రీ యోగి వేమన విగ్రహాన్ని కాకినాడలో ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. బసా ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారిని 1845లోనే ఎదిరించి భారత స్వాతంత్ర్యానికి స్ఫూర్తిగా నిలిచిన సమరయోధుడు ఉయ్యాలవాడని అభివర్ణించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లోని రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పది నెలల పసిబిడ్డ... తన కళ్లెదుటే కడతేరారు!



తూప్రాన్: ఇక్కడే ఉండు... మేము ఇప్పుడే వస్తాం అని తల్లిదండ్రులు చెప్పిన మాట విని ఆ చిన్నారి రైల్వే ప్లాట్‌ఫామ్ మీద కూర్చుంది. కొంచెం దూరం నడుస్తూ వెళ్లిన వారిని చూసి నవ్వుతూ చేతులు ఊపింది. అమ్మానాన్న చెప్పారని ఎంత చలేస్తున్నా అక్కణ్నుంచి కదల్లేదు. ఆకలేసినా, దాహమేసినా, భయమేసినా... అమ్మానాన్న చెప్పిన మాటను జవదాటలేదు. అంత మంచి కూతురామె. కానీ ఆ తల్లితండ్రులు మాట తప్పారు... ఇప్పుడే వచ్చేస్తాం అని వెళ్లిన వాళ్లు పది నెలల పేగు బంధాన్ని ఒంటరిని చేసి ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. ఆ విషయం తెలియని ఆ చిన్నారి రాత్రంతా అమ్మానాన్న కోసం ఎదురుచూస్తునే ఉంది. చంద్రుడు వెళ్లి సూర్యుడు వచ్చేశాడు. కానీ ఆ పాప జీవితంలో వెలుగులు రాలేదు. అమ్మానాన్నా తిరిగి రాలేదు. ఇక రారు కూడా. ఆ విషయం ఆ చిట్టితల్లికి తెలియదు... ఇంకా వాళ్లు వస్తారనే అనుకుంటోంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి రైల్వేస్టేషన్‌లో గురువారం ఉదయం కనిపించిన హృదయ విదారక దృశ్యమిది. ఓ పది నెలల చిన్నారి రైల్వే ప్లాట్‌ఫామ్ మీద బిక్కుబిక్కుమని కూర్చొని ఉంది. ఆమెకు కాస్త దూరంలో రెండు మృతదేహాలు.

విషయమేంటా అని ఆరా తీస్తే... చనిపోయిన ఆ ఇద్దరు ఆ పాప తల్లిదండ్రులని తేలింది. అంటే పది నెలల కుమార్తె కళ్లెదుటే ఆ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్న మాట. ఎంత కష్టమొస్తే మాత్రం ఇలా కూతురు ఎదుటే ఆత్మహత్య చేసుకుంటారా... పాపం కదా అని అందరూ ఆ చిన్నారిని చూసి బాధపడుతున్నారు. మృతదేహాలు చూసిన వారికే ఇంత బాధేస్తే... తల్లిదండ్రుల ఆత్మహత్యను బహుశా నేరుగా చూసిన ఆ చిట్టి తల్లి హృదయం ఇంకెంత ఘోషిస్తుందో కదా. ప్రస్తుతం ఆ చిన్నారి పోలీసు ఆశ్రయంలో ఉంది.

# వినియోగదారులకు అవగాహనసదస్సు



అనంతగిరిః మండల కేంద్రంలో గురువారం యస్సీ యస్టీ సబ్ ప్లాన్ నిధులు లబ్ధిదారులకు వినియోగదారులకు అవగాహనసదస్సు అరకు శాసనసభ్యులు శ్రీ కిడారి సర్వేశ్వరావు అద్యక్షతన జరిగినది శాసనసభ్యులు సర్వేశ్వరావు మాట్లాడుతూ

మండలంలో 800 గ్రూపులు ఉన్నాయి736సంఘాలు 8000మంది సభ్యులు ఉన్నారు ప్రభుత్వం మహిలలకు పశుపకుంకుమ నిమిత్తం 6000 రుపాయలు ఇస్తున్నారు సిఐపి క్రింద ప్రతి గ్రామాఖ్య సంఘానకి 5 లక్షల రుపాయలు ప్రభుత్వం ఇస్తుందని సభ్ ప్లాన్ నిధులు స్త్రీ నిధిఇస్తున్నారని సాధికారమిత్ర కు శిక్షణ ఇస్తున్నారని ప్రతి మహిళ చైతన్యం రావాలని మండలం లో808యస్స్ స్సి జె గ్రూపులున్నాయిమండలం లొ 9089 సభ్యులు న్నారు మండలం 10 వేల కుటుంబాలు ఉన్నాయి పెట్టుబడిక్రింద 3000 రుపాయలు పశుప కుంకుమ నిమిత్తం 3000రుపాయలు


గతప్రభుత్వాలు మాటలు చెప్పేవారు కాని చేతల్లోచేయలేదు చంద్రబాబు నాయుడు అలాకాకుండా మీఇంట్లో పెద్దకుమారుడు గా ఉంటాను అన్నందుకు గాను మహిళలుఅన్నవిధాలుగ అండగాఉంటానని తెలుపు తున్నారు ఎన్నికల్లో నాయకులు రావడం వాగ్ధానాలు చేయడం జరుగుతుంది ఎన్నికలు అయిపోయిన తరువాత వారు కనిపించే వారు కాధు కానీ చంద్రబాబు నాయుడు గారు అలా కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు నెరవేరుస్తున్నారు ప్రతి గ్రామానికి త్రాగునీరు సి సి రహధారులు ప్రతీ ఇంటికి 75యూనిట్లు వరకు ఉచిత విధ్యుత్. ఈ కార్యక్రమములో అనంతగిరి మండలపరిషత్ అద్యక్షురాలు గుజ్జెలపైడితల్లి మాట్లాడుతూ అతనిని సీఎం చంద్రబాబు నాయుడు గారికి ఆశీర్వదించాలని కోరారు.

# క్రెడిట్ కార్డుల మోసం.. 10 మంది అరెస్టు



హైదరాబాద్: క్రెడిట్ కార్డు మోసాలకు సంబంధించిన కేసును హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో బ్యాంకు ఉద్యోగులతో పాటు పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. క్రెడిట్ కార్డు మోసాలతో రూ. 1.5 కోట్ల మేర మోసాలకు పాల్పడ్డారని వెల్లడించారు. నిందితులు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, రత్నాకర్, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకుల నుంచి నిందితులు క్రెడిట్ కార్డులు పొందారని తెలిపారు. వీరి నుంచి నాలుగు బ్యాంకులకు చెందిన 125 నకిలీ క్రెడిట్ కార్డులు, కొంత నగదు, 19 సెల్‌ఫోన్‌లు, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఈ కేసు నిందితుల్లో ఇద్దరు జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, నలుగురు ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులు ఉన్నట్టు తెలిపారు. పర్నిక నానో సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో నకిలీ సంస్థను సృష్టించి నిందితులు ఈ మోసాలకు పాల్పడ్డారని సీపీ వెల్లడించారు. నకిలీ ఓటరు గుర్తింపు కార్డుతో క్రెడిట్ కార్డులు పొంది మోసం చేశారని తెలిపారు.

# రాహుల్‌ని ఫాలో అవుతున్న అమితాబ్ !



ముంబయి: బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఒక్కాసారిగా అందరు సెలబ్రిటీలను ఫాలో అవుతూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. టాలీవుడ్ నటీనటుల నుంచి వ్యాపారవేత్తల వరకు ఆయన చాలా మందిని ఫాలో అవుతున్నారు. దాంతో బచ్చన్ తమను ఫాలో అవుతున్నారంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు అమితాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కూడా ఫాలో అవుతున్నారు.

రాహుల్‌నే కాదు పి.చిదంబరం, కపిల్ సిబాల్, అజయ్ మాకెన్, సచిన్ పైలట్ వంటి పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలను కూడా ట్విటర్‌లో అనుసరిస్తున్నారు. దాంతో ఈ విషయం కాస్తా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఒకప్పుడు అమితాబ్‌కి కాంగ్రెస్‌తో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆ తరువాత కొన్ని కారణాల వల్ల ఆయన పార్టీ నుంచి విడిపోయారు. ఇప్పుడు మళ్లీ ఆ పార్టీ నేతలను ఫాలో అవడం గమనార్హం. కాంగ్రెస్‌తో పాటు పలువురు ఆప్ నేతలను కూడా బచ్చన్ ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అమితాబ్‌కి ట్విటర్‌లో 33.1 మిలయన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇటీవల ట్విటర్ తన ఫాలోవర్ల సంఖ్యను తగ్గించేసిందని ఇక ఈ మాధ్యమానికి స్వస్తి పలకాల్సిన సమయం వచ్చిందని బచ్చన్ ట్వీట్ చేశారు. ఆ తర్వాత ఉన్నట్టుండి సెలబ్రిటీలందరినీ ఫాలో అవుతూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన థగ్స్ ఆఫ్ హిందుస్థాన్, బ్రహ్మాస్త్రా, సైరా నరసింహారెడ్డి చిత్రాలతో బిజీగా ఉన్నారు.

# ఏపీపై ఇంత వివక్షా? ఆదినారాయణరెడ్డి



అమరావతి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యూపీలోని బుందేల్‌ఖండ్‌కు ఏడాది లోపే రూ.20 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని, మరి నాలుగేళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఏపీమంత్రి ఆదినారాయణ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందని మాత్రమే ఆరోజున అందుకు అంగీకరించామన్నారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తారనే సమాచారం ఉందని, ఆయన వచ్చి ఏం ప్రకటిస్తారో వేచి చూద్దామని అన్నారు. ఇప్పటికే కేంద్రం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతున్నట్టు చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తమ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు రాజకీయపరమైన నిర్ణయం తీసుకుంటారని మంత్రి స్పష్టంచేశారు.